నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com ఎడిటర్:బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 13-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 34 పేజీలు:6 వెల: రూ.1/-

ఆడబిడ్డల ఆరోగ్యానికి సీఎం కేసీఆర్ ప్రాధాన్యం : మంత్రి మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 12: తెలంగాణలో కొత్తగా అమలవుతున్న ఆరోగ్య మహిళ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. ఆడబిడ్డల ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తూ.. మహిళా ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు చేస్తున్నారని సమాచార పౌర సంబంధా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని పూడూరు మండలం చెన్‌గొముల్‌లో ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇప్పటి వరకు 372 మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

జిల్లాలో దోమ, యాలాల్, రామయ్యగూడ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. నేడు కొత్తగా బంటారం, మోమిన్‌పేట, ధారూర్, కోటపల్లి, చెన్గోములో ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. ఈ కేంద్రాల్లో ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తారన్నారు. ఉచిత పరీక్షలు చేసి మందులు అందజేస్తారన్నారు.

అలాగే ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవించిన మహిళకు 4 విడతలుగా..మగ శిశువుకు 12 వేలు, ఆడ శిశువుకు రూ.13 వేలు. రూ.2800 విలువైన కేసీఆర్ కిట్‌లో 16 రకాల వస్తువులు తల్లి, బిడ్డ సంరక్షణ కోసం అందజేస్తున్నామని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో కేసీఆర్ కిట్లు ఇప్పటి వరకు 43,320 మంది బాలింతలకు అందించామని వివరాలను వెల్లడించారు.

దివ్యాంగ పిల్లలకు విద్యా బోధన చేయడంలో వారి పాత్ర ఎంతో గొప్పది : బోయినపల్లి వినోద్ కుమార్

హైదరాబాద్, సెప్టెంబర్ 12: దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేయడం చేయడం గొప్ప విషయమని, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ పాత్ర అమోఘం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం శ్రీనగర్ కాలనీలోని సత్య సాయి నిగమాగమంలో జరిగిన ఐ.ఈ.ఆర్.పీ. ల రాష్ట్ర సదస్సులో వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ బుద్ధి మాంద్యం, మానసికంగానూ, అంగ వైకల్యంగానూ బాధపడుతున్న పిల్లలకు, కళ్ళు కనిపించని, చెవులు పినిపించని పిల్లలకు ప్రత్యేక పద్ధతుల్లో విద్యాబోధన చేస్తున్న ఐ.ఈ.ఆర్.పీ. ల సేవలు సమాజంలో ప్రతి ఒక్కరికీ కదిలిస్తాయని తెలిపారు. ఈ విషయంలో ఎంతో ఓపికతో విద్యా బోధన చేస్తున్న ఐ.ఈ.ఆర్.పీ.ల ఉద్యోగ సర్వీస్ ను క్రమబద్ధీకరణ చేసే విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని వినోద్ కుమార్ హామీనిచ్చారు.

మనసున్న మారాజు, ఎలాంటి సమస్యలు ఉన్నా వాటి పరిష్కారం కోసం నిరంతరం తపించే గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ నాటి, నేటి పరిస్థితులను వినోద్ కుమార్ సోదాహరణంగా వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో దగా పడ్డ తెలంగాణ, స్వరాష్ట్రం తెలంగాణ సిద్ధించిన తర్వాత సాధించిన ప్రగతిని వినోద్ కుమార్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, పీ.ఆర్.టీ.యు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, నాయకులు చెన్న కేశవ రెడ్డి, మోహన్ రెడ్డి, ఇన్నా రెడ్డి, ఐ.ఈ.ఆర్.పీ రాష్ట్ర అధ్యక్షులు సిల్వేరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 2-4 వరకు 15వ ఎడిషన్ ఇండియా గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 12: గత సంవత్సరం విజయవంతమైన తర్వాత, ఇండియా గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ దాని 15వ వార్షిక సదస్సు కోసం తిరిగి వచ్చింది. దక్షిణాసియాలో అతిపెద్ద, అత్యంత ముఖ్యమైన డెవలపర్ కాన్ఫరెన్స్ నవంబర్ 2 నుండి 4 వరకు హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ లో జరుగనుంది. దాదాపు 4,000 మందికి పైగా హాజరుకానున్న ఈ సదస్సులో , 150 మందికి పైగా స్పీకర్లు పాల్గొననున్నారు. 100 కంటే ఎక్కువ హైపర్యాక్టివ్ సెషన్‌లు ఉంటాయి. డెవలపర్లు, వినియోగదారులు తోడుగా, ప్రపంచంలో రెండవ అతిపెద్ద మార్కెట్‌గా భారతీయ గేమింగ్ పరిశ్రమ ఉద్భవించింది. 2028 నాటికి భారతీయ గేమింగ్ మార్కెట్ ఏటా 10 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా.



మూడోసారి సీఎం కేసీఆరే.. ప్రతిపక్షాల తాపత్రయం రెండో స్థానం కోసమే : కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 12:తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి మరింత సానుకూల వాతావరణ ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 90 స్థానాకులపైగా గెలుస్తామని, మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రగతి భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'క్షేత్రస్థాయి నుంచి వస్తున్న ఫీడ్‌బ్యాక్ మేరకు.. కేసీఆర్ రాష్ట్రానికి ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. పది సంవత్సరాలల్లో ప్రభుత్వం అందించిన పథకాలు, సంక్షేమ పనులు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలే అద్భుతంగా వివరిస్తున్నారు. ప్రజలకు చాలా స్పష్టత ఉంది. ప్రతిపక్షాలే అయోమయంలో ఉన్నాయి. కేసీఆర్, బీఆర్ఎస్సే తెలంగాణకు శ్రీరామరక్ష' అన్నారు.

ప్రతిపక్షాల తాపత్రయం రెండో స్థానం కోసమే..

'ప్రతిపక్షల తాపత్రయం రెండవ స్థానం కోసమే. సిట్టింగ్‌లకు సీట్లు ఇవ్వకుంటే మా దగ్గరికి వస్తారని ప్రతిపక్షాలు భావించాయి. తాను నిర్మించిన నాయకత్వం, పార్టీ నాయకులపైన తనకున్న నమ్మకం మేరకే కేసీఆర్ సిట్టింగ్ స్థానాలకు సీట్లు ఇచ్చారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు. 65 సంవత్సరాల్లో ప్రతిపక్షాలు పెట్టిన మెడికల్ కాలేజీలు కేవలం రెండే. కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు. నర్సింగ్ కాలేజీ ఇవ్వలేదు. నవోదయ పాఠశాల ఇవ్వలేదు.. ఇతర రాష్ట్రాల్లో ఉన్న అస్థిరత, నాయకత్వ లోపం తెలంగాణలో లేదు. మా ముఖ్యమంత్రి అభ్యర్థి కేసీఆర్. ప్రతిపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో వారికే తెలియదు. ఢిల్లీ నుంచి వచ్చి సీల్డ్ కవర్లు, వారికి అందించే మూటలు మాత్రమే ప్రతిపక్షాల పరిస్థితి. ముఖ్యమంత్రులను మార్చడానికి మత కల్లోలాలను లేపి మరణహోమం సృష్టించి, మనుషులను చంపిన పార్టీ కాంగ్రెస్. తమ పార్టీ నాయకులపైననే చెప్పులు విసిరి పార్టీ కాంగ్రెస్. తెలుగువారి గౌరవం పీవీ నరసింహారావుపైనే చెప్పులు విసిరిన ఘనత కాంగ్రెస్‌ది. ఢిల్లీ బానిస పార్టీలు జాతీయ పార్టీలు. ఆత్మగౌరవం అధికంగా ఉన్న తెలంగాణ ప్రజలు ఈ బానిసత్వ పార్టీలను అంగీకరించరు. తెలంగాణ ప్రజలకు ఢిల్లీ బానిసలు కావాలా ? తెలంగాణ బిడ్డ కావాలా తెలుసుకోవాలన్నారు.

షర్మిల, కేవీపీ తెలంగాణవాదులమని చెప్పుకుంటున్నరు..

'కేవీపీ రామచంద్రరావు, షర్మిల, తెలంగాణ వాదులమని చెప్పుకుంటున్నారు.. తెలంగాణ ఇవాళ వారు కాంగ్రెస్‌ను గెలిపిస్తారంట ? తెలంగాణను వ్యతిరేకించిన కేవీపీ, షర్మిల కాంగ్రెస్‌ను తెలంగాణలో అధికారంలోకి తేస్తాం అంటున్నారు. ఇంతటి దుస్థితి కాంగ్రెస్ పార్టీకి పట్టింది. తెలంగాణ ఎమ్మెల్యే పదవి వదిలిపెట్టలేని కిషన్ రెడ్డి, తెలంగాణ ప్రజలపైన రైఫిల్ తీసుకువెళ్లిన రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం ముసుగులో వచ్చారు. తెలంగాణ వ్యతిరేకతను నరనరాన నింపుకున్న కిరణ్ కుమార్ రెడ్డి, కేవీపీ రామచందర్‌రావు, షర్మిల వంటి తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమవుతున్నారు. బహురూపుల వేషాల్లో తెలంగాణపైకి వస్తున్నారు. వీరందరితో తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. పదేళ్లు సాధించిన అభివృద్ధిని, తెలంగాణ వ్యతిరేకుల చేతులు పెడదామా? ప్రజలు తెలుసుకోవాలి. పైకి కనబడేది కిషన్ రెడ్డి ఆడించేది కిరణ్ కుమార్ రెడ్డి. కనబడేది రేవంత్ రెడ్డి ఆడించేది కేవీపీ రామచంద్రరావు . తెలంగాణ ఉద్యమాన్ని కొనుగోలు చేసే ప్రయత్నం చేసి ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేసిన కేవీపీ రామచంద్రరావు.. ఈ రోజు తెలంగాణ వాదిగా చెప్పుకోవడం మా కర్మ' అంటూ కేటీఆర్ అన్నారు.

రేవంత్ తెలంగాణ వాది కాదు.. తెలంగాణకు పట్టిన వ్యాధి

'రేవంత్ రెడ్డి తెలంగాణ వాది కాదు.. తెలంగాణకు పట్టిన వ్యాధి. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒకరైన తెలంగాణ ఉద్యమంలో ఉన్నారా? ఒక్కరన్న రాజీనామా చేశారా? కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లుతాయని.. తెలంగాణ ప్రజలు బెదిరించి, మెడలు వంచితే తెలంగాణ ఇచ్చింది. సోనియా ఇచ్చింది అంటే అన్యాయంగా ఉంటుంది. భారతదేశానికి స్వతంత్రం ఇచ్చింది బ్రిటిష్ వారు అని.. బ్రిటిష్ ప్రధాని రిషి సునక్ అంటే ఎంత దరిద్రంగా ఉంటుందో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది అంటే అంత దరిద్రంగా ఉంటుంది. నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ కావాలా? జీవితాన్ని వెలుగులు నింపిన భారత రాష్ట్ర సమితి సర్కారు కావాలా ?

ఇంత భావ దారిద్ర్యం, లేకితనం కలిగిన ప్రతిపక్షాలతో పోటీపడాల్సి రావడమే ఈ రాష్ట్రం దురదృష్టం. తెలంగాణకు మోడీ ఒక్క పైసా ఇవ్వకున్నా అటు కాంగ్రెస్ అడగదు.. బీజేపీ అడగదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఎక్కడన్నా రూ.4వేల పెన్షన్ ఇస్తుందా చెప్పాలి. 55 సంవత్సరాల్లో రూ.200 దాటి పెన్షన్ ఇవ్వని వారు.. 4వేలు ఇస్తం అంటే ఎట్ల నమ్ముతారు ? అధికారం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చే కాంగ్రెస్ పార్టీని సోనియా గాంధీ వచ్చి చెప్పినా.. ప్రజలకు కాంగ్రెస్ పాత చరిత్ర తెలుసు'నన్నారు.

పాలమూరు ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డంకులు..

'పాలమూరు ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డంకులు సృష్టించిన పార్టీలు ఈ ప్రాజెక్టు ప్రారంభాన్ని ప్రశ్నిస్తున్నాయి. 1963లో నెహ్రూ శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ కాలువను నిన్నటిదాకా కాంగ్రెస్ నాయకులు ప్రారంభించలేదా ? మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలోని 13,14 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ఈ ప్రాజెక్టును స్వాగతించాలి. ముఖ్యమంత్రి అభ్యర్థిని కూడా ప్రకటించే ధైర్యం లేని పార్టీలు ఈరోజు మాపైన ఎన్నికల్లో పోటీ అంటున్నాయి. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకొని ప్రయత్నంలో భాగంగా 'వన్ నేషన్ ? వన్ ఎలక్షన్' ఓ జిమ్మిక్. ఉద్యమంలో భయపడి రాజీనామా చేయకుండా పారిపోయిన వాడు కిషన్ రెడ్డి. ఇప్పుడు తెలంగాణ గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితా అని కలలు కంటే.. ఎవరూ పట్టించుకుంటారు ? దేశంలో మోదీని మా పార్టీ విమర్శించిన అంతగా ఏ ఇతర పార్టీ అయినా విమర్శ చేసిందా ? కాంగ్రెస్, బీజేపీ అవగాహనలో ఉన్నాయి. అందుకే బీజేపీని కాంగ్రెస్ నాయకులు విమర్శించరు. మా నాయకులపై దాడులు ఈడీలు దాడి చేశాయి. ఒక్క కాంగ్రెస్ నాయకుడిపైనా కేంద్ర ఏజెన్సీలు దాడులు చేశాయా? ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పరిణామాలపై మాట్లాడడానికి ఏం లేదు. పక్కరాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మాకు ఏం సంబంధం లేదు. అది వారి తలనొప్పి. మాకు సంబంధం లేదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు.

ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నది : మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్,సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): గిరిజనులు, ఆదివాసీల ఏండ్ల గోసను సీఎం కేసీఆర్ ఎడబాపి గిరిజనులకు రిజర్వేషన్లు పెంచి వారి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుంటే.. ఎస్టీలలో వర్గీకరణ చిచ్చుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటిస్తున్నారు. పెద్ద వంగర మండలంలో తండా బాట నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయా తండాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడారు. ఒక్కో గ్రామానికి కోటి రూపాయలతో అనేక అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలతో గతంలో కనీవినీ ఎరగని రీతిలో తండాలను సైతం గ్రామాలకు దీటుగా అభివృద్ధి పరచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

కాంగ్రెస్‌ని నమ్ముకుంటే నట్టేట మునిగినట్లేనని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్‌ను తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రపన్నుతున్నదని మండిపడ్డారు. రైతుల నడ్డి విరవడానికి 3 గంటల కరెంటు చాలంటోంది. 24 గంటల కరెంటు కావాలా 3 గంటల కరెంటు కావాలా 3 పంటల బీఆర్ఎస్ కావాలో తేల్చుకోవాలన్నారు.

గ్రామాలకు దీటుగా తండాలను తాను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమేగాక, ఒక్కో తండాకు కోటి రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. గిరి జిల్లా అభివృద్ధి సంక్షేమానికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్ కి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

విపక్షాలను నమ్మితే రాష్ట్రం అంధకారమే : మంత్రి గంగుల

కరీంనగర్, సెప్టెంబర్ 12:అభివృద్ధి, సంక్షేమంలో దేశంలో మనమే ఆదర్శంగా ఉన్నామని, దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మనలాంటి ఒక్క పథకమైనా ఉందా..? చెప్పాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో సాగుతున్న అభివృద్ధి మరింత వేగంగా సాగాలన్న, మరింతగా అభివృద్ధి సాధించాలన్నా.. బీఆర్ అండగా ఉండాలని ప్రజలకు సూచించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి సుడిగాలి పర్యటన చేశారు.

ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని 34వ డివిజన్ రూ.76.75 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు, 50వ డివిజన్ ఆలయ స్వాగత తోరణం పనులకు, హౌసింగ్ కాలనీలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. అనంతరం జడ్పీ కార్యాలయంలో సీఈఓ కార్యాలయాన్ని ప్రారంభించారు. తర్వాత కలెక్టరేట్ ఆడిటోరియంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు 268 మందికి రూ.2.68 కోట్ల విలువైన చెక్కులు అందించారు. అనంతరం 108 మంది జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు రెగ్యులరైజ్ ప్రొసీడింగ్స్ అందజేశారు.

అనంతరం మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి సంబంధించి అధికారులతో కలిసి కలెక్టరేట్ సమీక్ష నిర్వహించారు. అలాగే రేకుర్తిలోని బస్తీ దవాఖానలో ఆరోగ్య మహిళ కేంద్రాన్ని ప్రారంభించారు. సాయంత్రం మెడికల్ కళాశాలలో సాగుతున్న వివిధ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వారి మాటలు నమ్మి అధికారం అందిస్తే తెలంగాణలోని సంపదను దోచుకుని తెలంగాణను గుడ్డిదీపం చేస్తారని విమర్శించారు. బీజేపీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికీ తాగునీరు, కరెంట్ కోసం కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. కానీ తెలంగాణలో మాత్రం ప్రతి ఇంటికి తాగునీరు అందించడంతో పాటుగా, 24 గంటలు నాణ్యమైన కరెంటును అందిస్తున్నామని పేర్కొన్నారు.

కరీంనగర్ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే తాము పని చేస్తున్నామని, వచ్చే ఏడాదిలోగా మానేరు రివర్ ఫ్రంట్ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలో 3 వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బీఆర్ సీఎం కేసీఆర్ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

కరీంనగర్ మండలం ఇరుకుల్లకు చెందిన పలువురు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. బీజేపీ మండల శాఖ ఉపాధ్యక్షుడు రాపోలు పవన్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, మేయర్ సునీల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, నగర బీఆర్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు, బీఆర్ నాయకులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మరోసారి హింసాకాండ

-రెచ్చిపోయిన నిషేధిత ఉగ్రవాద గ్రూపులు.. ముగ్గురు గిరిజనుల కాల్చివేత

మణిపూర్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం మరోసారి అక్కడ హింస చెలరేగింది. కాంగ్‌పోకి జిల్లాలో నిషేధిత ఉగ్రవాద గ్రూపులు రెచ్చిపోయాయి. ఈ ఉదయం కుకీ-జో వర్గానికి చెందిన ముగ్గురు గిరిజనులను కాల్చి చంపినట్లు అధికారులు తెలిపారు. ముష్కరులు వాహనంలో వచ్చి ఇంఫాల్ వెస్ట్, కాంగ్‌పోక్పి జిల్లాల సరిహద్దుల్లో ఉన్న ఇరెంగ్, కరం ప్రాంతాల మధ్య గ్రామస్థులపై దాడి చేసినట్లు చెప్పారు. ఉగ్రవాదుల దాడిలో ముగ్గురు గిరిజనులు ప్రాణాలు కోల్పోయినట్లు వారు వెల్లడించారు. మరోవైపు మణిపూర్‌లో నిషేధిత ఉగ్రవాద సంస్థలు యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ.. తిరిగి యాక్టివ్ అవుతున్నాయని, లెఫ్టినెంట్ కర్నల్‌పై కాల్పుల ఘటన వెనుకున్నది ఈ సంస్థలేనని నిఘావర్గాలు వెల్లడించాయి. నిరసనకు దిగుతున్న గుంపులోకి ఉగ్రవాద సంస్థల సభ్యులు చొరబడుతున్నారని కేంద్ర భద్రతా బలగాలు భావిస్తున్నాయి. గతవారం టెంగ్నోపాల్ జిల్లాలోని ఓ గ్రామం వద్ద కొంతమంది ఆందోళన చేపట్టగా.. ఆర్మీ, అస్సాం రైఫిల్స్ అడ్డుకున్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారి కాల్పులు చోటుచేసుకోగా.. లెఫ్టినెంట్ కర్నల్ రామన్ త్యాగీకి బుల్లెట్ గాయమైంది. ఈ ఘటనపై దర్యాప్తు చేసిన కేంద్ర భద్రతా బలగాలు.. గుంపుల్లో నిషేధిత ఉగ్రవాద సంస్థల సభ్యులు చేరుతున్నారని నిర్ధారించాయి.

సంస్కారవంతమైన సమాజం ఏర్పాటు చేయాలి

-మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్
-మత్తు పదార్థాల నియంత్రణ సామాజిక బాధ్యతగాతీసుకోవాలి.-జిల్లా ఎస్పీ రమణ కుమార్

సంగారెడ్డి,సెప్టెంబర్ 12 (నేటి నిజం ప్రతినిధి) మత్తు పదార్థాలకు ఎవరూ బానిసలు కాకుండా అవగాహన కల్పించడంతో పాటు వాటిని సమూలంగా అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు కీలకమైన యువతను, విద్యార్థులను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత గట్టి నిఘాతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆబ్కారీ, పోలిసు, రవాణా,రెవిన్యూ, అటవీ, వ్యవసాయ, విద్య, వైద్య, తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో మత్తుపదార్థాల విక్రయం, అక్రమంగా గంజాయి సాగుచేస్తున్న వారిని సమాచారం ఇవ్వాలన్నారు. అక్రమ మాదకద్రవ్యాల రవాణా, విక్రయంపై ఏమైనా సమాచారం తెలిస్తే వెంటనే కమిటీ దృష్టికి తెస్తే నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటామన్నారు.

గంజాయి సాగు చేసినట్లయితే రైతుబంధు ఆపివేయడం, విద్యుత్ కనెక్షన్ కట్ చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. తల్లిదండ్రులకు కూడా అవగాహనా కలిపిస్తే, పిల్లలు మాదకద్రవ్యాలు సేవించడం వంటి వ్యసనాల జోలికి వెళ్లకుండా కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.

గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాలు వినియోగాన్ని నియంత్రించవచ్చన్నారు.

ఆ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కోరారు. మత్తు పదార్థాల నియంత్రణకు ఎక్సయిజ్ తదితర శాఖలకు తమ పోలీసు శాఖ ద్వారా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు.

పాఠశాల, కళాశాల విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలు కాకుండా అటు తల్లిదండ్రులతో పాటు, ఉపాధ్యాయులు వారి నడవడిక, ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ షాపులలో డ్రగ్స్ అమ్మకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి,డి ఆర్ ఓ నగేష్,ఆర్డీఓ రవీందర్ రెడ్డి ,డీఈఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి నరసింహారావు, వైద్య ఆరోగ్య శాఖ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రి దేవి,ఫారెస్ట్ , ఎక్సైజ్ అధికారులు,,డిఎస్పి, సి.ఐ. లు, తదితరులు పాల్గొన్నారు.

నిఫా వైరస్‌తోనే కోజికోడ్ మరణాలు : కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: కేరళలో నిఫా వైరస్ ప్రబలడం కలకలం రేపుతోంది. రాష్ట్రంలోని కోజికోడ్ జిల్లాలో నిఫా వైరస్ కారణంగానే ఇద్దరు మరణించారని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సుక్ మాండవీయ మంగళవారం నిర్ధారించారు. నిఫా వైరస్‌తో బాదపడుతున్న నలుగురు అనుమానితుల ఆరోగ్య పరిస్థితిని గమనిస్తున్నామని, వారి శాంపిల్స్‌ను పరీక్షలకు పంపామని మంత్రి వెల్లడించారు. నిఫా వైరస్ పరిస్థితి, వ్యాధి కట్టడిపై రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించేందుకు కేరళ ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడానని, నిఫా వైరస్ కేసులు వస్తున్నాయని తెలిసిందని, గబ్చిలాల ద్వారా ఈ వైరస్ వ్యాప్తి చెందుతుందని చెప్పారు. నిఫా

మనిషిని మహామనీషిగా మార్చగలిగేది సానుకూల దృక్పథమే !

(13 సెప్టెంబర్ "సానుకూల దృక్పథ దినం" సందర్భంగా)

శారీరక-మానసిక ఆరోగ్యానికి, మనసుల్ని గెలవడానికి, లక్ష్యాలను చేదించడానికి, సమాజంలో సత్కీర్తిని మూట కట్టుకోవడానికి, నవ్వుల పువ్వులు పంచడానికి, శతృవు మదిలో స్థానం సంపాదించడానికి ప్రతి ఒక్కరు అలవర్చుకోవలసిన ప్రధాన లక్షణం 'సానుకూల దృక్పథం (పాజిటివ్ థింకింగ్)' అని గుర్తించారు. సానుకూల దృక్పథ శక్తిని అంగీకరించిన అమెరికన్ ఔత్సాహికుడి ఆలోచనతో 2003 నుంచి ప్రతి ఏట 13 సెప్టెంబర్‌న 'సానుకూల దృక్పథ దినం (పాజిటివ్ థింకింగ్ డే)' పాటించుట ఆనవాయితీగా మారింది. ఆశావహ దృక్పథంతో పనులు సులభంగా, శీఘ్రగతిన పూర్తి అవుతాయని అనుభవ పూర్వకంగా తెలుస్తున్నది. శాంతియుత సహజీవనానికి, అసాధ్యాలను సుసాధ్యాలుగా మార్చుకోవడానికి ఆశావహ దృక్పథం ఉపకరిస్తుంది. ప్రతికూల ఆలోచనలను (నెగెటివ్ థాట్స్) దూరం చేసుకుంటూనే ప్రతికూలతలోనూ సానుకూల ఆలోచనలను జోడించడం అలవాటు చేసుకోవాలి. అప'జయం'లో దాగిన జయాన్ని దర్శించగలగాలి.

మన దృక్పథమే మన భవితను నిర్ణయిస్తుంది:

మానవాళి కనుగొన్న అద్భుత ఆవిష్కరణగా 'తన భవిష్యత్తును తానే మార్చుకోవడానికి తన దృక్పథాన్ని మార్చుకుంటే సరిపోతుందనే' భావనను గుర్తించాలి. విఫలమవుతామనే భయంతో ప్రతికూల దృక్పథం దరి చేరుతుంది. 'ఈ రోజు కూడా మంచే జరుగుతుంది' అనే భావనతో దినచర్యను ప్రారంభిద్దాం. ఎదుటి వారిలో లోపాలకు బదులు సద్గుణాలను గమనిద్దాం. సానుకూల దృక్పథం కలిగిన వ్యక్తులతో స్నేహం చేద్దాం. ప్రేరణ, సదాలోచనలను పంచే పుస్తకాలను చదువుదాం. ప్రతి రోజు కనీసం ఒకరిద్దరికి సహాయపడదాం. ప్రతి ఒక్కరితో నవ్వుతూ మాట్లాడుదాం. సానుకూల దృక్పథం మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గిస్తుంది. ప్రతికూల దృక్పథం కలిగిన వ్యక్తుల్లో సులభంగా అలసి పోవడం, ఒత్తిడి పెరగడం, భయం దరి చేరడం లాంటి అనారోగ్య లక్షణాలు కనిపిస్తాయి. మనిషికి లభించిన ముఖ్య వరం నవ్వడమని మరువరాదు. నవ్వితే నవ్య మాటల సంపదలు వితరణ కావాలి. ఎదుటి వ్యక్తిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి మన చిరునవ్వులు ఔషధంగా పని చేయాలి. ఆవేశం, ఆవేదన, నొప్పి, అసంతృప్తి లాంటి నెగెటివ్ భావోద్వేగాలను అణచి వేస్తూ సంతోషం, కృతజ్ఞత, ప్రేమ, అంకిత భావం లాంటి గుణాలను అలవర్చుకోవాలి.

సహానుభూతి మనిషిని మహామనీషిగా మార్చుతుంది:

ఒకే సమస్యను తలిచి వందల సార్లు వగచి నిరుత్సాహపడరాదు. ప్రతి సమస్యకు ఓ పరిష్కారం ఉంటుందని గట్టిగా నమ్మాలి. నవ్వుతూ సంభాషించడం, ఆప్త మిత్రులను పెంచుకోవడం, సత్కర్మలను ఆచరించడం, ప్రతి చిన్న సహాయానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలను వ్యక్తం చేయడం, సహానుభూతితో వ్యవహరించడం లాంటి లక్షణాలు మనిషిని 'మహా మనీషి'గా నిలబెడతాయి. జీవన గమనంలో అనుకూల, ప్రతికూలతలు సర్వ సాధారణమని తెలుసుకోవాలి. ఓటమి తరువాత గెలుపు తథ్యమనే ఆశావహ దృక్పథం మనిషి ఉన్నతికి అన్ని దశల్లో ఉపయోగపడుతుంది. 'యస్, ఐ కెన్ (నేనూ చేయగలను)' అనే పాజిటివ్ దృక్పథం మనిషికి కొండంత బలాన్ని జోడిస్తుంది.

ఆరోగ్యకరంగా నవ్వగలగడం ఓ అద్వితీయ వరం. ఈ అపురూప వరం సానుకూల దృక్పథం కలిగిన వారికే సొంతం. ఆశావహ దృక్పథమే జీవన సాఫల్యానికి పునాది అని తెలుసుకొని, సానుకూల వాతావరణంలో జీవనయానం కొనసాగిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

తాను కూడా కేయూ అధికారుల బాధితురాలినని..

సరైన అర్హత ఉన్నా తనకు పీహెచ్‌డీ అడ్మిషన్ ఇవ్వలేదు

-కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క

వరంగల్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: తాను కూడా కేయూ అధికారులబాధితురాలినని.. సరైన అర్హత ఉన్నా తనకు పీహెచ్‌డీ అడ్మిషన్ ఇవ్వలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కవ్యాఖ్యానించారు. కాకతీయ యూనివర్సిటీ)లో విద్యార్థి సంఘాల జాక్ నేతల దీక్షకు సోమవారం నాడు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క మద్దతు తెలిపారు. దీక్షా శిబిరంలో విద్యార్థులతో కూర్చొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేపటి కేయూ జాక్ వరంగల్ బంద్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.."ఉద్యమాల, పోరాటాల గడ్డ వరంగల్‌కు కాకతీయ యూనివర్సిటీ తలమానికం. త్యాగాల స్ఫూర్తిని నింపుకున్న ఎందరినో కాకతీయ యూనివర్సిటీ దేశానికి అందించింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యమ స్ఫూర్తిని చంపేశారు. కేయూలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర జరుగుతోంది. మెరిట్ ప్రకారం అడ్మిషన్లు ఇవ్వాలని అడిగితే సీట్లు ఇవ్వట్లేదు. విద్యావ్యవస్థను పక్క దారి పట్టిస్తున్నారు. చదువు కావాలంటే గొర్లు, బర్లు తీసుకోండని ప్రభుత్వం చెప్తోంది. పోలీసులు కూడా అధికార పార్టీ తొత్తులుగా పనిచేస్తున్నారు. చదువుకొని ఉద్యోగాలు తెచ్చుకున్న పోలీసు విద్యార్థుల గురించి ఆలోచించాలి. స్టూడెంట్స్‌ను గుండాలుగా చిత్రీకరించొద్దు. పోలీసులు విద్యార్థుల చేతులు, కాళ్లు విరగొట్టారు. ఇదెక్కడి న్యాయమో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. విద్యార్థులను వేధిస్తే తిరగబడి తరిమి కొడతారు జాగ్రత్త. విద్యార్థులపై పైశాచిక దాడిని ఖండించారు. వీసీ, రిజిస్ట్రార్‌లను వెంటనే సస్పెండ్ చేయాలి. అక్రమార్కులను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయి. విద్యార్థుల వరంగల్ బందుకు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం" అని సీతక్క తెలిపారు.

గవర్నర్‌గా నాలుగు వసంతాలు పూర్తి చేసుకున్న డాక్టర్ తమిళ సై

- రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

హైదరాబాద్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర్య రాజన్ గారు గవర్నర్ గా నాలుగు వసంతాలు పూర్తిచేసుకుని 5వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయ, శంకర్ జి హాల్ లో కేక్ కట్ చేసి గవర్నర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా చైర్మన్ భీమ్ రెడ్డి మాట్లాడుతూ గవర్నర్ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి ఆరోగ్యంగా ఉండాలని ఇంకా భవిష్యత్తులో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయ్ కుమారి, రెడ్డి ట్రెజరర్ పురుషోత్తం, స్టేట్ ఎంసీ డా. ఓ. శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు జైవీర్ సింగ్, వీరమని, సందేశ్, ఏసద్దాం, వినయ్ కిషోర్, కే నాగేందర్, జ్యోతి, అభిషేక్ మరియు పాట్రన్ మెంబర్ సుప్రభా రెడ్ క్రాస్ వాలంటీర్లు సువర్ణ రెడ్డి, కల్పనా దత్త, శిల్పారెడ్డి, లీలావతి, సత్యలక్ష్మి వెంకట్, గోపాల్ నహీం తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి కుటుంబం ఆత్మహత్య..

అమరావతి, సెప్టెంబర్ 12: విజయనగరం జిల్లా కొత్తవలస మండలం చింతలపాలెంలో విషాదం చోటుచేసుకుంది. వ్యవసాయ బావిలో దూకి కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో భార్యాభర్తలతో పాటు కుమార్తె మృతిచెందారు. ఎం.డి.మొహినుద్దీన్ (46) తన కుటుంబంతో కలిసి విశాఖ నగరం మర్రిపాలెం పరిధిలోని ఎఫ్‌సీఐ నగర్‌లో నివాసముంటున్నారు.

సోమవారం సాయంత్రం భార్య సంషినిషా (39), కుమార్తె ఫాతిమా జహీదా (17), కుమారుడు అలీతో కలిసి కొత్తవలస సమీపంలోని చింతపాలెంలో తమ స్థలం చూసేందుకు వెళ్లారు. అనంతరం అక్కడే బావిలో దూకారు. ఈ ఘటనలో మొహినుద్దీన్, అతడి భార్య, కుమార్తె చనిపోగా.. కుమారుడు అలీ ప్రాణాలతో బయటపడ్డాడు. కొత్తవలస పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ఓపెన్ మార్కెట్ సేల్ స్కీం (డి) కింద ఇటీవల నిర్వహించిన ఇ-ఆక్షన్ ద్వారా 1.66 ఎల్ఎంటి గోధుమలు, 0.17 ఎల్ఎంటి బియ్యాన్ని విక్రయించిన కేంద్రం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:బియ్యం, గోధుమలు, గోధుమ పిండి చిల్లర ధరలను నియంత్రించేందుకు మార్కెట్ జోక్యం అన్న భారత ప్రభుత్వ చొరవలో భాగంగా గోధుమ, బియ్యం రెండింటికీ వారానికొకసారి వేలాన్ని నిర్వహిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం 2023-24లో 11వ ఇ-వేలాన్ని 06.09. 2023న నిర్వహించారు. దాదాపు 500 డిపోల నుంచి 2.0 ఎల్ఎంటి గోధుమలను, 337 డిపోల నుంచి 4.89 ఎల్ఎంటి బియ్యాన్ని దేశవ్యాప్తంగా వేలానికి అందచేశారు.

ఈ ఇ-ఆక్షన్‌లో 1.66 ఎల్ఎంటిల గోధుమలు, 0.17 ఎల్ఎంటి బియ్యం విక్రయం జరిగింది. వెయిటెడ్ సగటు విక్రయపు సగటు ధరను ఎఫ్ఎక్యూ గోధుమలు క్వింటాలుకు రూ. 2169.65కు భారతదేశ వ్యాప్తంగా రిజర్వ్ ధరను క్వింటాలుకు రూ. 2150గా నిర్ణయించారు. కాగా, యుఆర్ఎస్ అమ్మకపు ధర క్వింటాలుకు రూ. 2150.86 ఉండగా, దాని రిజర్వు ధరను క్వింటాలుకు రూ. 2125గా ఉంది.

అలాగే క్వింటాలు బియ్యానికి వెయిటెడ్ సగటు ధర దేశవ్యాప్తంగా ఉన్న రిజర్వు ధర క్వింటాలుకు రూ. 2952,27కి వ్యతిరేకంగా రూ. 2956.19గా ఉంది.

ప్రస్తుత విడత ఇ- వేలాలలో, చిల్లర ధరలను తగ్గించే లక్ష్యంతో గోధుమ కొనుగోలు దారుకు గరిష్టంగా 100 టన్నులను, బియ్యం 1000 టన్నులను అందిస్తున్నారు. చిన్న, సన్నతుది వినియోగదారులను ప్రోత్సహించడం, తాము ఎంపిక చేసుకున్న డిపో నుంచి నిర్దేశిత పరిమాణానికి వేలంలో పాలుపంచుకునేందుకు మరింత భాగస్వాములను పాల్గొనేలా చేయడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఆహార ధాన్యాల నిల్వలను పోగు చేయడాన్ని నివారించేందుకు వ్యాపారులను ఒఎంఎస్ఎస్ (డి) కింద గోధుమ అమ్మకం పరిధి ఆవల ఉంచడమే కాక, ఒఎంఎస్ఎస్ (డి) కింద కొనుగోలు చేసిన గోధుమలను ఆడించే పిండిమిల్లుల పై క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 05.09.2023 వరకు 898 తనిఖీలు నిర్వహించడం జరిగింది.

తండా బాటలో 'ఎర్రబెల్లి' నీరాజనం పలికిన గిరిజనులు

మహబూబాబాద్,సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని ఎల్ బి తండా, బీసీ తండా, కండ్య తండా రెడ్డి కుంట తండా, రామోజీ తండా, రాజామాన్ సింగ్ తండా గ్రామ పంచాయతీలల్లో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు ఆరోగ్య శాఖ మంత్రి దయాకర్ రావు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసారు. తండా గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన వేదికలల్లో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు గుర్తించి తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ ది అని అన్నారు. గడిచిన 9 ఏళ్లలో తండాలు చాలా అభివృద్ధి చెందాయి. ప్రభుత్వ నిధుల నుండి నీళ్ల ట్యాంక్ లు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు మరెన్నో అభివృద్ధికి నోచుకున్నాయి. ఇంకా అభివృద్ధి పనులు జరగాల్సి ఉందని అన్నారు.పనులు కూడా వేగవంతం అవుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పెన్షన్ రావాలంటే పెన్షన్ వచ్చే మనిషి మరణిస్తే అతని స్థానంలో మరొకరికి వచ్చేది. ఇప్పుడు అలా కాదు ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి పెన్షన్ అందిస్తున్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే చెందుతుందన్నారు. తదనంతరం ఉపాధి హామీ పథకంలోని కూలీలకి మంత్రి కుటుంబీకుల ఆర్థిక సహకారంతో లంచ్ బాక్సులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నర్మద, ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరాం జ్యోతిర్మయి, పాలకుర్తి దేవస్థానం కమిటీ చైర్మన్ వెనుకదాసు రామచంద్రయ్య శర్మ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి,నెహ్రూ నాయక్ ,ఎంపీటీసీ రవీందర్ నాయక్, వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పనా రాజు,సర్పంచులు ధరావత్ తారా ఫూల్ సింగ్ , పటేల్ నాయక్, చింతల భాస్కర్, దుంపల నమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విశిష్ట గురు సేవా పురస్కారాలు ప్రధానం

హైదరాబాద్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలలో భాగంగా విశిష్ట గురుసేవ పురస్కారాలను సరోజినీ నాయుడు వనిత మహావిద్యాలయ, శంకర్ జి ఆడిటోరియం, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో గురువులకు వారి చేసిన సేవలను కొనియాడుతూ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా జిల్లా రిటైర్డ్ న్యాయమూర్తి మరియు సుప్రీంకోర్టు న్యాయవాది నేరేళ్ల మాల్యాద్రి, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ మాజీ డీన్ విజయా ఖాదిర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏ. బాలకిషన్ హైదరాబాద్ జిల్లా శాఖ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ డాక్టర్ బి విజయ్ భాస్కర్ గౌడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి ఎన్ జగన్, వనిత మహా విద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ డి శోభన, హైదరాబాద్ జిల్లా శాఖ వైస్ చైర్మన్ విజయ కుమారి, హైదరాబాద్ జిల్లా శాఖ స్టేట్ ఎంసీ సభ్యులు డాక్టర్ ఓ శ్రీనివాస్ రెడ్డి , బిల్డర్ అండ్ డెవలపర్ ఎం. ఎ మాజీద్ ప్రముఖులు హాజరైనారు. ఈ సందర్భంగా మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ గురువే దైవము మనసులో మలినం లేకుండా మాటలతోనే మాణిక్యముగా మెరిపించే దైవమే గురువు అని సంబోధిస్తూ గురువులు చేసిన సేవలను గుర్తించి వారికి అవార్డులు ప్రధానం చేశామని, భవిష్యత్తులోవారి చేసిన సేవలను గుర్తించి మరింత మంది గురువులను సన్మానిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం కు మేనేజింగ్ కమిటీ సభ్యులు జైవీర్ సింగ్, వీరమణి, సందేశ్, సద్దాం వినయ్ కిషోర్, కే నాగేందర్, జ్యోతి, అభిషేక్ మరియు పాట్రన్ మెంబర్ సుప్రభా, రెడ్ క్రాస్ వాలంటీర్లు సువర్ణ రెడ్డి, శిల్పారెడ్డి, కల్పనా దత్త, లీలావతి, సత్యలక్ష్మి, వెంకట్, గోపాల్, నహీం మరియు టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేశారు.

పెండింగ్ అంశాల పరిష్కారం, స్వచ్ఛత కోసం ప్రత్యేక ప్రచారం 2.0 అమలు చేసిన నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:పెండింగ్ అంశాల పరిష్కారం, స్వచ్ఛతతో 'స్వచ్ఛ భారతదేశం' తో మహాత్మా గాంధీకి నివాళులు అర్పించడానికి పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏ ఆర్ పి జి) 2021 అక్టోబర్ 2వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. విజయవంతమైన కార్యక్రమాన్ని 2022,2023లో కూడా కొనసాగించాలని పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్ణయించింది. 2022 నవంబర్ నుంచి 2023 ఆగస్టు వరకు ప్రత్యేక ప్రచారం 2.0 అమలు జరిగింది. ప్రజల ఫిర్యాదులను సకాలంలో ప్రభావవంతంగా పరిష్కరించి, పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలతో ఏర్పాటైన మంత్రివర్గ సంప్రదింపుల కమిటీలు నుంచి అందిన సూచనలు, పార్లమెంట్ లో ఇచ్చిన హామీలు అమలు జరిగేలా చూసేందుకు ప్రత్యేక ప్రచారం 2.0 అమలు జరిగింది.

పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం సూచనల మేరకు నీతి ఆయోగ్ లో ప్రత్యేక ప్రచారం 2.0 విజయవంతంగా అమలు జరిగింది. పెండింగ్ లో ఉన్న అంశాల పరిష్కారం, స్వచ్ఛత లక్ష్యంగా ప్రత్యేక ప్రచారం 2.0 అమలు జరిగింది.

నీతి ఆయోగ్ కార్యాలయం, దాని అనుబంధ కార్యాలయాలు డెవలప్‌మెంట్ మానిటరింగ్,ఎవాల్యుయేషన్ ఆఫీస్, వీతి భవన్‌లో ఉన్న అటల్ ఇన్నోవేషన్ మిషన్,అటల్ ఇన్నోవేషన్ మిషన్ కు అనుబంధంగా స్వయంప్రతిపత్తి సంస్థగా పనిచేస్తున్న. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లేబర్ ఎకనామిక్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, నరేలా, న్యూఢిల్లీలో కార్యక్రమం అమలు జరిగింది. . పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వాలు, మంత్రిత్వ శాఖల సంప్రదింపులు, మంత్రిత్వ శాఖల/విభాగాల ద్వారా అందిన పార్లమెంట్ హామీల నుంచి ప్రజా ఫిర్యాదులను సకాలంలో,ప్రభావవంతంగా పరిష్కరించడం లక్ష్యంగా కార్యక్రమం అమలు జరిగింది. స్వచ్ఛ భారత్ అభియాన్ "ప్రత్యేక ప్రచారం 2.0" లో రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత (లోపల, బయట), కార్యాలయంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం, అదనపు స్థలాన్ని అందుబాటులోకి తేవడం లాంటి కార్యక్రమాలు నీతి ఆయోగ్‌లో అమలు జరిగాయి.

ప్రత్యేక ప్రచారం 2.0 అమలుతో ప్రజా ఫిర్యాదులు, పార్లమెంటరీ హామీలు, ప్రధానమంత్రి కార్యాలయం నుంచి అందిన సూచనల పరిష్కారం ఊపందుకుంది. రికార్డుల నిర్వహణలో భాగంగా గణనీయమైన సంఖ్యలో ఫైళ్లను అధికారులు సమీక్షించి పనికిరాని ఫైళ్లను తొలగించారు. కార్యాలయంలో ఫిర్యాదుల విభాగం ఎస్సీడీ పీఎం పోర్టల్ అదనపు స్థలం అందుబాటులోకి వచ్చింది. వ్యర్థాల అమ్మకం ద్వారా ఆదాయం సమకూరింది. సమీక్ష కోసం గుర్తించిన ఫైళ్లలో 75% కంటే ఎక్కువ ఫైల్‌లు అధికారులు పరిశీలించారు. ప్రత్యేక ప్రచారం 2.0 అమలు చేసిన కాలంలో దాదాపు 95% ప్రజా ఫిర్యాదులు, అప్పీళ్లు పరిష్కారం అయ్యాయి. పారవేయడం కోసం అనవసరమైన వస్తువులు,వాడుకలో లేని వస్తువులను అధికారులు గుర్తించారు.

లక్ష్యాలు, సాధించిన విజయాలు, నిర్వహించిన కార్యకలాపాలకు సంబంధించిన ఫోటోలను పరిపాలనా సంస్కరణలు మరియు ప్రజా ఫిర్యాదుల విభాగం ఎస్సీడీ పీఎం పోర్టల్‌లో నీతి ఆయోగ్ పొందుపరిచింది.

జువైనల్ హోంను సందర్శించిన యూనిసెఫ్ బృందం

హైదరాబాద్, సెప్టెంబర్ 12: సైదాబాద్ లోని ప్రభుత్వ బాలుర గృహానీ(జువైనల్ హోం)ను యూనిసెఫ్ బృందం సందర్శించారు. హోంలో ఉండే అనాథలు, పట్టుబడ్డ వీధి బాలలు, బాల కార్మికులకు అందుతున్న విద్య,వైద్య సదుపాయాలు, స్వయం ఉపాధి శిక్షణ, అందిస్తున్న వసతి, సౌకర్యాలను పరిశీలించారు. గత ఆరు సంవత్సరాలలో 200మంది క్లిష్ట తరమైన పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని హోమ్ అధికారులు తెలిపారు.అంతే కాకుండా చిన్న తనంలో ఇంట్లో నుంచి వచ్చిన పిల్లలు, మానసిక బాలురు 30మంది తల్లిదండ్రుల ఆచూకీ అతి కష్టం మీద కనుగొని అప్పగించడం జరిగిందని వివరించారు. హోం పనితీరును యూనిసెఫ్ బృందం ప్రశంసించారు. ఈ సందర్భంగా హోం చిన్నారులతో ముచ్చటించారు. డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మీర్జారజా అలీ బేగ్, సూపరింటెండెంట్స్ నాగేశ్వరరావు, అవ్జల్ షా, సంగమేశ్వర్, నవీన్ కుమార్, కృష్ణ వేణి, యూనిసెఫ్ ప్రతినిధులు మురళి, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

పీవోకే త్వరలో భారత్‌లో కలిసిపోతుంది

-పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై కేంద్ర మంత్రి వీకే సింగ్ సంచలన వ్యాఖ్యలు

న్యూ డిల్లీ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై కేంద్ర మంత్రి వీకే సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పీవోకే త్వరలో భారత్‌లో కలిసిపోతుందని వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని దౌసాలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ ప్రాంతాన్ని (పీవోకే) భారత్‌లో విలీనం చేయాలంటూ పీ వోకే ప్రజలు చేస్తున్న డిమాండ్లపై మీడి యా కేంద్ర మంత్రిని ప్రశ్నించింది. ఇందుకు ఆయన సమాధానమిస్తూ.. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) తనంతట తానే భారత్‌లో విలీనమవు తుందన్నా రు. అయితే అందుకు కొంత సమయం పట్టొచ్చన్నారు. కాగా, భారతదేశంలో కలుస్తామంటూ ఇటీవలే పీవోకే ప్రజలు భారీ ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి వీకే సింగ్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈజిప్టు యుద్ధ విమానాలకు ఐఏఎఫ్ ఐఎల్-78 ట్యాంకర్‌తో రీఫ్యుయలింగ్..

లపోర్ట్ అలెగ్జాండ్రియా సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: భారత వైమానిక దళానికి చెందిన ఐఎల్-78 ట్యాంకర్.. ఈజిప్టు వైమానిక దళానికి చెందిన మిగ్29 ఎం, రాఫేల్ యుద్ధ విమానాలకు ఫుయలింగ్ చేసింది. ఎక్స్ బ్రైట్ స్టార్ 23 పేరుతో ఈజిప్టులో సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. సుమారు 34 దేశాలకు చెందిన త్రివిధ దళాలు ఆ విన్యాసాల్లో తమ సత్తా చూపిస్తున్నాయి. దీనిలో భాగంగా ఇవాళ భారతీయ వైమానిక దళానికి చెందిన ఐఎల్-78 ట్యాంకర్ తన విన్యాసాన్ని ప్రదర్శించింది. ఈజిప్టు సైన్యానికి చెందిన మిగ్29, రాఫేల్ ఫైటర్లకు .. ఆ ట్యాంకర్ ద్వారా ఆకాశంలోనే ఇంధనాన్ని నింపారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. అయితే ఈ ఆపరేషన్‌లో భారత వైమానిక దళానికి చెందిన మిగ్29 కూడా పాల్గొన్నది.

కాటు వేసే కాలం..జాగ్రత్తలు అవసరం

-ఏటా దేశంలో పాము కాటుకు గురవుతున్న 12.5 లక్షల మంది

-ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి

హైదరాబాద్, సెప్టెంబర్ 12:పాము కాటు మరణాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న పాముకాటు మరణాలలో భారతదేశం లోనే ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది పాము కాటుకు గురవుతుంటే మనదేశంలో 12.5 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. వారిలో 60 వేల మంది మృత్యువాత పడుతున్నారని జాతీయ మరణాల సర్వే చెప్తుంది. ఇదే విషయాన్ని హైదరాబాదులోని " సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ సంస్థ" నిరుడు నివేదించింది. ఇండియాలో ప్రధానంగా 60 రకాల విష సర్పాలు మనుగడ సాగిస్తున్నాయి అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

సర్పాలు, విషపురుగులతో జాగ్రత్త, పొలాల్లో పొంచి ఉన్న ప్రమాదం , వర్షాకాలంలో విష సర్పాలు, పురుగులు సంచారం అధికంగా ఉంటుంది. అవి పెట్రోలు, కిరోసిన్, వెల్లుల్లి, ఇంగువ వాసనను భరించలేవు. వీటిని అనీడు బాటలో ఉంచుకుని సమయానుకూలంగా వినియోగించుకోవాలి. తప్పనిసరి పరిస్థితులు ఎదురైతే రబ్బరు బూట్లు, చేతి తొడుగులు ధరించాలని, మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు. పొలం గట్లు, కాలువగట్లు, వాగులు, పశువుల పాకలు, పిచ్చి మొక్కలతో నిండిన పొదులు, గడ్డివాములు , పాడుబడ్డ ఇల్లు, గృహాలు ఎదుటి పేర్చిన కట్టెలు, పెంటకుప్పల్లో పాములు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఆహారం కోసం బయటకు వచ్చి ఎలుకలు, బల్లులు, తొండలు, పక్షులను తింటాయి. ఇలాంటి ప్రాణులు ఎక్కడ ఎక్కువగా సంచరిస్తాయో పాములు అక్కడే తిష్ట వేస్తాయి. పాములకు శరీరం కింద భాగంలో ఉండే ప్రత్యేక పోలుసుల ద్వారా శబ్దం గ్రహిస్తాయి. వేడి రక్తం ప్రసవించే జంతువులు, మనుషులు సమీపిస్తే వెంటనే గుర్తిస్తాయి. కదులుతున్న ప్రాణులను గుర్తించి కాటేస్తాయి. నాగుపాము, కట్లపాము, రక్తపింజర తదితర పాములు విషపూరితమైనవి. వీటి కాటు గురైన బాధితులకు వెంటనే వైద్యమందక ఒక్కొక్కసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. సాధారణంగా పంట పొలాలు, కాలువల్లో తిరిగే పాములు చాలా వరకు విషపూరితమైనవి కావు. సర్పాలకు ప్రాణభయం ఉన్నప్పుడు, ఏకాంతానికి భంగం వాటిలినప్పుడు, ఎవరైనా తొక్కినప్పుడు, వేటాడేటప్పుడు కాటేస్తాయి.

అన్ని ప్రమాదం కావు ...

పాముల్లో చాలా వాటికి విషం ఉండదు. కట్లపాము వంటి 15% ప్రమాదకరమైన సర్పజాతుల్లోనే ప్రమాదం ఉంటుంది. సాధారణంగా 60% పాము కాట్లు విషము. ప్రమాదం లేని పాములు గాయాలే . చికిత్స తీసుకుంటే నయమవుతాయి. పాములు కన్నా చాలా మంది షాక్ తో ప్రాణం మీదకు తెచ్చుకుంటారు. ఇంట్లో వారు, ఇరుగుపొరుగువారు ధైర్యం చెప్పడానికి బదులుగా ఏడుపులు ప్రారంభిస్తే బాధితులు భయాందోళనకు గురైతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారవుతుంది.

తీసుకోవలసిన జాగ్రత్తలు:

రాత్రి వేళల్లో తిరిగేవాళ్లు, అక్కడే నిద్రించేవాళ్లు, టార్చ్ లైట్లు వెంట తీసుకుపోవాలి. పాములు చేరడానికి అవకాశం లేకుండా పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. పెట్రోలు, కిరోసిన్, వెల్లుల్లి, ఇంగువ వాసనలను భరించలేవు. పాములు ఎక్కువగా ఉన్నాయనిపిస్తే సమయాన్నికూలంగా వీటిని ఉపయోగించుకోవాలి. రాత్రివేళలో పొలాల గట్లపై, గడ్డివాముల్లో తిరిగే రైతులు, కూలీలు మోకాళ్ళ వరకు రబ్బరు బూట్లు, చేతులకు రబ్బరు తొడుగులు ధరించాలి. ఇల్లు, కార్యాలయాలు, పాఠశాలలు పరిసరాలలో పిచ్చి మొక్కలు, పొదలు ఉండకుండా చూసుకోవాలి.

సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలి

పాము కాటు గురైన వ్యక్తి ఆందోళన చెందొద్దు, బాధితుడికి ధైర్యం చెబుతుండాలి. పాము కాటేసిన పై భాగంలో వెంటనే తాడు, గుడ్డతో బిగుతుగా కట్టాలి. కాటేసిన చోట బ్లేడుతొ గాయం చేసి రక్తం కారనివ్వాలి . నోటిలో పుండ్లు, గాట్లు లేకుంటే రక్తం పీల్చి ఉమ్మి వేయాలి. పాముకాటుకు గురైన వ్యక్తిని నడిపించడం, పరిగెత్తించడం చేయొద్దు. పాము విషానికి విరుగుడుగా "పాలివేలెంట్ స్నేక్ యాంటీ వీనం" మందు ప్రతి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని, పాము కాటుకు గురైన బాధితులకు మొదటి మూడు గంటల లోపు' స్నేక్ యాంటీ వీనం' అందించగలిగితే ప్రాణాపాయం తప్పుతుందని డాక్టర్ లిల్లీ మేరీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2030 నాటికి పాము కాటు మరణాలను సగానికి పైగా తగ్గించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యమని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు. నాటువైద్యం పేరిట పసర్లు, వేర్లు, మంత్రాలు అంటూ కాలయాపన చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

పద్మ అవార్డులు-2024 నామినేషన్లకు సెప్టెంబర్ 15,2023 వరకు గడువు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:గణతంత్ర దినోత్సవం-2024 సందర్భంగా ప్రకటించబడే పద్మ అవార్డుల కోసం ఆన్‌లైన్ నామినేషన్లు/సిఫారసు దరఖాస్తులు మే 1, 2023 న ప్రారంభించబడ్డాయి. పద్మ అవార్డుల నామినేషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 15, 2023. జాతీయ స్థాయిలో అందించే ఈ పద్మ అవార్డుల కోసం నామినేషన్లు/సిఫారసు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (https://awards.gov.in) ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి.

పద్మ అవార్డులు - పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ లు మన దేశంలోని పౌరులకు అందించే అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటి. 1954లో ఏర్పాటైన ఈ అవార్డులను ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకటిస్తారు. ఈ అవార్డు 'పర్క్ ఆఫ్ డిస్టింక్షన్' ను గుర్తించటానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. వివిధ కళలు, సాహిత్యం మరియు విద్య, క్రీడలు, వైద్యం, సామాజిక సేవ, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ప్రజాసంబంధాలు, సేవ, సివిల్ సర్వీస్, వాణిజ్యం, పరిశ్రమ, మొదలైన రంగాలలోను.. విభాగాలలో విశిష్టమైన, అసాధారణమైన విజయాలు/సేవలకు గాను ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుంది. జాతి, వృత్తి, స్థానం లేదా లింగ భేదం లేకుండా వ్యక్తులందరూ ఈ అవార్డులకు అర్హులు. వైద్యులు, శాస్త్రవేత్తలు మినహా పీఎస్‌యులలో పనిచేసే వారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు.

పద్మ అవార్డులను "ప్రజల పద్మ"గా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందువల్ల పౌరులందరూ స్వీయ నామినేషన్ తో సహా నామినేషన్లు / సిఫార్సులు చేయాలని అభ్యర్థించబడింది. మహిళలు, బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు, సమాజానికి నిస్వార్థంగా సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించేందుకు పౌరులు కృషి చేయాలి.

నామినేషన్ లు/సిఫార్సులు పైన పేర్కొన్న పోర్టల్ పై లభ్యం అయ్యే నిర్దిష్ట ఫార్మాట్‌లలో పేర్కొనబడ్డ అన్ని సంబంధిత వివరాలు కలిగి ఉండాలి, సిఫార్సు చేయబడిన ఆమె/అతని సంబంధిత రంగం/వృత్తి లో వారి వారి విశిష్టమైన , అసాధారణ ప్రతిభ/ విజయాలు/సర్వీసులకు సంబంధించిన వివరాలను స్పష్టంగా కథన రూపంలో గరిష్టంగా 800 పదాలలో తెలియజేయాలి.

పద్మ అవార్డులకు సంబంధించిన మరిన్ని వివరాలు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (www.mha.gov.in), వెబ్ సైట్ లో 'అవార్డులు, పతకాలు' శీర్షిక కింద, పద్మ అవార్డుల పోర్టల్‌లో (https://padmaawards.gov.in)లభిస్తాయి. ఈ అవార్డులకు సంబంధించిన నియమ నిబంధనలు https://padmaawards.gov.in/AboutAwards.aspx లింక్ తో వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయి.

పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన గంప గోవర్ధన్

నిజామాబాద్, సెప్టెంబర్ 12: దోమకొండ మండల కేంద్రంలో పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని మంగళవారం కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిలో భాగంగా ఈ కార్యాలయం మంజూరైనట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బుజ్జుర్ధీన్, జడ్పిటిసి తిరుమల గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ఎంపీపీ శారద నాగరాజ్, సి డి సి చైర్మన్ నరసయ్య, నాయకులు కుంచాల శేఖర్ రెడ్డితో పాల్గొన్నారు.

దేశంలో మరోసారి కలకలం రేపుతోన్న నిఫా వైరస్

కోయంబత్తూర్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ప్రమాదకరమైన నిఫా వైరస్ దేశంలో మరోసారి కలకలం రేపుతోంది. కేరళ రాష్ట్రం కోజికోడ్ లో జ్వరం కారణంగా రెండు అసహజ మరణాలు సంభవించాయి. దీంతో కేరళ ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది

. ఈ మరణాలకు నిఫా వైరస్ ఇన్ఫెక్షన్ కారణమని ఆరోగ్య శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ ఇద్దరూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ముగ్గురు చిన్నారులతో సహా మొత్తం నలుగురు రోగులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. చనిపోయిన వారిలో ఒకరి బంధువు 22 ఏళ్ల వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎఆజ)లో చికిత్స పొందుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 4, 9 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు పిల్లలు, 10 నెలల శిశువు కూడా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన ఇద్దరి నమూనాలను పూణేలోని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ఆ ఫలితాలు మంగళవారం సాయంత్రానికి వస్తాయని పేర్కొన్నారు. మరోవైపు నిఫా వైరస్ అనుమానంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆ శాఖ మంత్రి వీణా జార్జ్ సోమవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. కాగా దక్షిణ భారతదేశంలో తొలిసారి నిఫా వైరస్ కేసు మే 19, 2018లో కోజికోడ్ జిల్లాలోనే బయటపడింది. ఈ వైరస్ కారణంగా 2018, 2021లో మరణాలు సమోదయ్యాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. జంతువుల నుండి ప్రజలకు ఈ వైరస్ వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం, ఈ వ్యాధి బారినపడిన వారి నుంచి ఇది నేరుగా మరో వ్యక్తికి సంక్రమిస్తుంది. ఈ వైరస్ లక్షణాలు తొందరగా బయటపడవు. ఈ వైరస్ కొందరిలో మెదడువాపుకు కారణమవుతుంది. ఒకసారి ఈ వైరస్ ఒంట్లోకి ప్రవేశించాక సాధారణంగా సగటున తొమ్మిది రోజుల్లో లేదా 4 నుంచి 15 రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి.

భారతదేశం, సౌదీ అరేబియాలు ఉభయ దేశాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేయాలని న్యూఢిల్లీలో జరిగిన ఇరు దేశాల ఇన్వెస్ట్ ఫోరమ్ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:సౌదీ అరేబియా యువరాజు మరియు ప్రధాన మంత్రి, గౌరవ మహ్మద్ బిన్ సల్మాన్ బిన్ అబ్దుల్ అజీజ్ అల్ సౌద్ భారతదేశ పర్యటన సందర్భంగా డిపార్ట్‌మెంట్ లీడర్స్ సమ్మిట్‌లో భాగంగా ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్య మండలి, భారత వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య అభివృద్ధి, మరియు సౌదీ పెట్టుబడి మంత్రిత్వ శాఖ నిన్న న్యూఢిల్లీలో ఇండియా-సౌదీ అరేబియా ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ 2023 ("ది ఫోరమ్")ను నిర్వహించాయి.

ఫోరమ్‌కు భారతదేశం మరియు సౌదీ అరేబియా నుండి 500 కంటే ఎక్కువ కంపెనీలు హాజరయ్యారు. భారతదేశం మరియు సౌదీ అరేబియా మధ్య జరిగిన సదస్సులలో ఇది మొదటిది. భారత ఆర్థిక వ్యవస్థలోని విభిన్న రంగాలలో సుమారు వి100 బిలియన్ల పెట్టుబడులు పెట్టడానికి సౌదీ క్రౌన్ ప్రిన్స్ చేసిన ప్రకటనకు ఇది కొనసాగింపు.

భారతదేశం-సౌదీ ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్ 2023 యొక్క మినిస్టీరియల్ సెషన్‌కు కేంద్ర వాణిజ్యం పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మరియు సౌదీ అరేబియా పెట్టుబడుల మంత్రి, గౌరవ ఖలీద్ ఎ. అల్ ఫాలిహ్ లు అధ్యక్షత వహించారు.

వ్యాపార సమావేశంలో సంయుక్తంగా ప్రసంగించిన ఇద్దరు మంత్రులు, స్టార్టప్‌లు, డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, రెండు దేశాల వ్యాపార మరియు పెట్టుబడిదారుల వర్యావరణ వ్యవస్థల మధ్య సహకారాన్ని పెంచడం రెండు దేశాల పెట్టుబడుల అభివృద్ధి సంస్థల మధ్య మరియు పెట్టుబడుల అభివృద్ధి కార్యాలయాల ఏర్పాటు, సౌదీ సావరిన్ వెల్త్ ఫండ్‌లు భారతదేశంలోకి ప్రత్యక్ష పెట్టుబడులను పరిగణలోకి తీసుకునేలా ప్రోత్సహించడం ద్వారా ప్రస్తుత పెట్టుబడుల ద్వారా వచ్చే పెట్టుబడులు మరియు ఉమ్మడి ప్రాజెక్టుల అవకాశం వంటి వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించే మార్గాలు మరియు విధానాల గురించి చర్చించారు.

వ్యూహాత్మక భాగస్వామ్య మండలి యొక్క ఆర్థిక వ్యవస్థ మరియు పెట్టుబడులపై కమిటీ ఫుడ్ ప్రాసెసింగ్, రవాణా మరియు మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్యుత్ శక్తి ముఖ్యంగా పునరుత్పాదక విద్యుత్ శక్తి, నైపుణ్య అభివద్ధి, అంతరిక్షం, ఐసిటి, స్టార్ట్-అప్‌ల రంగాలలో ముఖ్యంగా డిజిటల్ రంగం లో సంభావ్య పెట్టుబడి సహకారాలను కూడా మంత్రులు వివరించారు. భాగస్వామ్య అవకాశాలను త్వరితగతిన అందిపుచ్చుకోవడం పై మంత్రివర్గ చర్చలో కొన్ని కీలక ఫలితాలు వచ్చాయి.

పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ ఫోరమ్‌లో స్వాగత వ్యాఖ్యలలో, రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల వ్యాపారాలు ఆయా రంగాలలో వెరుగైన సహకారానికి తమ అభిప్రాయాలను ఈ సమావేశంలో పంచుకున్నారు.

అంతకుముందు రోజు, జీ 2 బీ మరియు బీ 2 బీ ఫార్మాట్లలో ఇరుపక్షాల మధ్య 45 కంటే ఎక్కువ అవగాహన ఒప్పందాలు (ఎంఓయులు) కుదిరాయి. ఈ అవగాహన ఒప్పందాలు ఇరుపక్షాల మధ్య ఆర్థిక బంధాలను మరింతగా పెంచుతాయని మరియు ఇరుపక్షాల మధ్య పెట్టుబడి ప్రవాహాలను వేగవంతం చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు.

జాతీయ బి.సి మహిళా సంఘం జాతీయ కన్వీనర్‌గా రమాదేవి

హైదరాబాద్ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్);జాతీయ బి.సి మహిళా సంఘం జాతీయ మహిళా కన్వీనర్ గా రమాదేవి నియమితులైనారు. ఈ మేరకు జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదగా నియామకపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాజకీయంగా బిసి మహిళలు ముందుకు వచ్చినపుడే దేశం మరింత ముదుకు వెల్లగలదన్నారు.మహిళలకు రాజకీయంగా అతి తక్కువ ప్రాతినిధ్యం యుందని కావున మహిళలకు రిజర్వేషన్లు పెట్టాలని డిమాండ్ చేసారు.బిసి మహిళలకు ఇంకా తక్కువ ప్రాతినిధ్యం ఉంది కదా వారికి సబ్ కోటా ఇవ్వాలని డిమాండ్ చేసారు.అంతేకాదు బీసీల జనరల్ - పురుషుల ప్రాతినిధ్యం కూడా ఇంకా తక్కువ ఉంది. 75 సంవత్సరాల తర్వాత బీసీల వాటా బీసీలకు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి అధ్యయనం జరుగాలన్నారు. అనంతరం రమాదేవి మాట్లాడుతూ బిసి మహిళల హక్కుల పరిరక్షనకు తనవంతు కృషి చేస్తామన్నారు.రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు పెట్టాలని, అందులో బిసి సబ్ కోట కల్పించాలని డిమాండ్ చేసారు.రమాదేవి బిసి మహిళా సంఘం మహిళా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా 12 సంవత్సరాలపాటు సేవలు అందించారు.రమాదేవి వేవాలను గుర్తించిన జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆమెను జాతీయ బి.సి మహిళా సంఘం జాతీయ మహిళా కన్వీనర్ గా నియమించారు. ఈ కార్యక్రమం లో బి.సి మహిళా సంఘం జాతీయ మహిళా అద్యక్షురాలు పద్మలత,బిసి మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు ఏ.పుష్పలతా, బి.సి మహిళా సంఘం తెలంగాణా రాష్ట్ర ప్రదాన కార్యదర్శులు కటుకురి లక్ష్మి, నల్ల మంజులత,నిర్మల ముదిరాజ్, బి.సి మహిళా సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కే.శుభాషిని, బల్ల గీత,నల్లమేకల విజయ,వాణి రెడ్డి, లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉండాలి

-గవర్నమెంట్ ఆసుపత్రిలోనే మంచి వైద్యం

-బ్లడ్ యూనిట్ సేకరణకు క్యాంపులు నిర్వహించాలి,

-బ్లడ్ యూనిట్స్ అనుమతి లేకుండా బయటకు పంపరాదు

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర పరిస్థితుల్లో తగినంత బ్లడ్ యూనిట్స్ అందుబాటులో ఉంచాలని వైద్య అధికారులను ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. మంగళవారం మెదక్ పట్టణంలో ని ప్రభుత్వ ఆసుపత్రి, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ, జిల్లాలో తగినంత బ్లడ్ యూనిట్స్ అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ రూపొందించాలని, అవసరమైన బ్లడ్ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అయన బ్లడ్ బ్యాంక్ నిలువలను పరిశీలించారు. బ్లడ్ స్టోరేజ్ గదులు పరిశీలించారు. ఏ ఒక్క బ్లడ్ యూనిట్ అనుమతి లేకుండా బయటకు పంపించరాదని హెచ్చరించారు. బ్లడ్ స్టాకును నోట్స్ బోర్డులో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు , ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, రెడ్ క్రాస్ సొసైటీలు సమన్వయంతో బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏర్పాటుచేయాలని సూచించారు . ప్రతివారం ఒక ప్రభుత్వశాఖ సమన్వయంతో బ్లడ్ డొనేషన్ క్యాంపును ఏర్పాటు చేయాలనీ డి ఏం ఉ హెచ్ ఓ కి చూచించారు . ఆరోగ్యశ్రీ నమోదు వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ దవాఖానాలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లకుండా గవర్నమెంట్ ఆసుపత్రిలోని మంచి వైద్యం అందించాలని అయన అన్నారు . ఏం సి హెచ్ ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆ నాస్టియా , రేడియాలజీ నిపుణులు అందుబాటులో వుండాలని, ఖఉ ట్రైనీ డాక్టర్ లు తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ దావాకానాలపై ప్రజల్లో మంచి విశ్వాసాన్ని పెంచాలని డాక్టర్లకు సూచించారు వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు . మహిళా ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసిందని, ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ కేంద్రంలో వైద్య సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోనెల మహిళా వైద్యులు అందుబాటులో ఉండాలని , అవసరమైన గైనికాలజిస్టులను నియమించుకోవాలని సూచించారు . అత్యవసర సేవలకు ఎక్కడ అంతరాయం కలగకుండా చూసుకోవాలన్నారు, గర్భిణీలు ఆరోగ్యం పై దృష్టిచారించాలన్నారు, హై రిస్క్ డెలివరీ తేదీలు ముందుగా తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 108 వాహనము ను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు . ఆసుపత్రి ప్రాగణంలో పరిశుభ్రత పాటించాలని తెలిపారు , పిచ్చి మొక్కలను తొలగించి, మంచి మొక్కలు నాటాలని , ఆసుపత్రిలో మిగిలివున్న పనులను వెంటనే పూర్తీ చేయాలనీ వైద్యాధికారులను , టి.ఎస్.ఏం.ఎస్.ఐ.డి.సి ఈ ఈ రవీందర్ రెడ్డి కి చూచించారు. ఈకార్యక్రమంలో డి ఏం ఉ హెచ్ ఓ చందు నాయక్ , డి సి హెచ్ ఓ చంద్రశేఖర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సీఎం జగన్‌కు ఆహ్వానం

అమరావతి, సెప్టెంబర్ 12:ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఏ.వి.ధర్మారెడ్డి మంగళవారం కలిశారు. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సీఎంను ఆహ్వానించారు.

ముఖ్యమంత్రికి ఆహ్వానపత్రికతో పాటు శ్రీవేంకటేశ్వరస్వామి వారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఈ నెల 18 నుంచి 26 వరకు 9 రోజుల పాటు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి

కేంద్ర సామాజిక న్యాయం & సాధికారత శాఖకు చెందిన అభివృద్ధి & సంక్షేమ బోర్డు పాలకమండలిలోకి కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:"డెవలెప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ బోర్డ్ ఫర్ డి-నోటిఫైడ్, నోమాడిక్ అండ్ సెమి-నోమాడిక్ కమ్యూనిటీస్" (డీడబ్ల్యూబీడీఎన్‌సీ) కోసం కొత్తగా నియమితులైన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ రోజు జరిగింది. బోర్డు ఛైర్మన్, కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత శాఖ కార్యదర్శి కొత్త సభ్యులతో ప్రమాణం చేయించారు.

ఈ బోర్డును, కేంద్ర సామాజిక న్యాయం ఉ సాధికారత మంత్రిత్వ శాఖ 2019 ఫిబ్రవరి 21న ఏర్పాటు చేసింది.

కొత్తగా నియమితులైన వారిలో శ్రీ భరత్‌భాయ్ బాబూభాయ్ పటానీ ఒకరు. ఆయన, గుజరాత్‌లోని డీఎన్‌టీ (డీ-నోటిఫైడ్ ట్రైబ్స్) సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం దశాబ్దాలుగా పని చేస్తున్నారు. మరొకరు శ్రీ ప్రవీణ్ శివాజీ రావు ఘుగే. గతంలో మహారాష్ట్ర రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమం తర్వాత, "డీఎన్‌టీల ఆర్థిక సాధికారత పథకం" అమలుకు సంబంధించిన వ్యూహాలు, ఈ రంగంలోని వివిధ సమస్యలపై బోర్డు చర్చించింది. డీఎన్‌టీలకు గృహ నిర్మాణం, జీవనోపాధి కల్పన, విద్యా సాధికారత, ఆరోగ్య బీమాను అందించడానికి ఉద్దేశించిన కేంద్ర రంగ పథకం ఇది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.40 కోట్లను ఈ పథకం కోసం కేటాయించారు. డీఎన్‌టీ సామాజిక వర్గాల అవసరాలకు అనుబంధంగా రాష్ట్రాలు/యూటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు/విభాగాల భాగస్వామ్యాన్ని సాధించడం ఈ చర్చల సారాంశం.

సీఐపై విచారణకు మహిళా కమిషన్ ఆదేశం

ఖమ్మం, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం వన్ టౌన్ సీఐ స్వామిపై విచారణకు రాష్ట్ర మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. గత నెల 29వ తేదీన కేఎంసీ ఎదుట ధర్నా చేసిన 54వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజులతో పాటు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేసే క్రమంలో దురుసుగా ప్రవర్తించినట్లు కార్పొరేటర్ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసింది. దీంతో ఘటనపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు

ఘోర రోడ్డుప్రమాదం.. ముగ్గురు మృతి, 8మందికి తీవ్రగాయాలు

సిద్దిపేట, సెప్టెంబర్ 12: సిద్దిపేట జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. చిన్న కోడూరు మండలం అనంత సాగర్ శివారులో అగి ఉన్న ఇసుక లారీని వెనుక నుండి క్వాలిస్ ఢీకొన్న ప్రమాద ఘటనా స్థలంలోనే ముగ్గ

అమృత్ కాల్‌లో భారతదేశం అపూర్వమైన స్థాయిలో ఎదగాలని కోరుకుంటోంది: కేంద్ర మంత్రి శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ సౌదీ అరేబియా పెట్టుబడి మంత్రి ఖలీద్ ఎ. అల్-ఫాలిహ్‌తో మాట్లాడుతూ 2047 అమృత్ కాల్‌లో భారతదేశం ఒక అపూర్వమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన జీ20 సమ్మిట్ 2023 ప్రాముఖ్యతను శ్రీ గోయల్ హైలైట్ చేశారు మరియు భారతదేశ జీ20 ప్రెసిడెన్సీలో స్టార్టప్20 సంస్థను కూడా ప్రశంసించారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పరంగా ప్రపంచ బ్యాంక్ ర్యాంకింగ్‌లో సౌదీ అరేబియా 62వ స్థానంలోనూ, భారత్ 63వ స్థానంలోనూ ఉన్నాయని, రెండు దేశాలు నేడు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రెండు ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయని ఆయన అన్నారు. అయితే 2020 నుండి ర్యాంకింగ్ విధానం నిలిపివేయబడింది.

ప్రస్తుతం 52 బిలియన్ డాలర్లుగా ఉన్న రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు 200 బిలియన్ డాలర్లకు పెంచడం గురించి కూడా శ్రీ గోయల్ మాట్లాడారు. ఈ విషయంలో గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్-టెక్ సిటీని సందర్శించి, ఆపై పెట్టుబడులు తీసుకురావాలని సౌదీ పెట్టుబడిదారులను కేంద్ర మంత్రి ఆహ్వానించారు.

భారతదేశ నియంత్రణ యంత్రాంగాన్ని సరళీకృతం చేయడాన్ని పెట్టుబడిదారులు అభినందిస్తారని ఆయన అన్నారు. అలాగే, అన్ని నిబంధనలకు ఒకే ఒక నియంత్రకం ఉంది. అంతేకాకుండా, భారతదేశం పన్ను రాయితీలను తీసుకువచ్చింది మరియు గిఫ్ట్ సిటీలోకి మరియు వెలుపలకు నిధుల ప్రవాహాన్ని ప్రభుత్వం సులభతరం చేసింది.

భారత ప్రభుత్వం మరియు ఇన్వెస్ట్ ఇండియాతో పాటు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ (ఫిక్కి) సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మరియు ట్రేడ్ ప్రమోషన్ కార్యాలయాన్ని ప్రారంభించవచ్చని శ్రీ గోయల్ సూచించారు. ఫిక్కి ప్రతినిధులతో పాటు భారత ప్రభుత్వ అధికారులు స్టార్టప్‌లను ప్రోత్సహిస్తారని ఆయన ఉద్ఘాటించారు.

సౌదీ అరేబియాకు భారతదేశం ఆహార భద్రతను అందించగల అవకాశాల గురించి శ్రీ గోయల్ మాట్లాడారు. అదే సమయంలో భారతదేశానికి ఇంధనం, చమురు మరియు ఎరువులు అందించవచ్చని తద్వారా సమతుల్య వాణిజ్యం సాధించవచ్చని నొక్కి చెప్పారు.

కేంద్ర మంత్రి నియోమ్ సిటీ గురించి కూడా మాట్లాడారు. సౌదీ అరేబియా ప్రభుత్వం వి0.5 ట్రిలియన్ డాలర్ల వ్యయంతో దీనిని ఏర్పాటు చేస్తోందని మరియు మొత్తం నగరంలో 100% క్లీన్ ఎనర్జీని కలిగి ఉండాలనే భావనతో భారీ భూభాగ తీరప్రాంతంలో చాలా యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా రూపొందించబడిందని తెలిపారు.

శ్రీ గోయల్ మాట్లాడుతూ "ఇది భారతదేశం గణనీయంగా దోహదపడే ప్రాంతం అని నేను భావిస్తున్నాను. డిజైన్, నిర్మాణం, నిర్వహణ మరియు వ్యాపారాన్ని అభివృద్ధి చేయడం వంటి రంగాలలో భారతదేశం సహాయకరంగా ఉండవచ్చు" అని హైలైట్ చేశారు. ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీల నుంచి ఇన్వెస్టర్లు పొందుతున్న రాబడుల గురించి ఇటీవలి అధ్యయనాన్ని ఆయన ఉటంకించారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన మొదటి ఐదు కంపెనీల అధ్యయనంలో భారతీయ కంపెనీలు 20 సంవత్సరాల పెట్టుబడిపై 20% సిఏజీఆర్ రాబడిని ఇచ్చాయని ఆయన అన్నారు. భారతీయ కంపెనీల తర్వాత అమెరికా, చైనాలు ఉన్నాయని తెలిపారు.

సౌదీ అరేబియా నుంచి వచ్చే పెట్టుబడులను వేగవంతం చేయాల్సిన సమయం ఆసన్నమైందని కేంద్ర మంత్రి తెలిపారు. గత ఏడాది సౌదీ అరేబియా నుండి ఎఫ్‌డిఐ కేవలం 4 బిలియన్ డాలర్లు మాత్రమేనని, ఇది కోవిడ్ కాలంలో 2.8 బిలియన్ డాలర్లు అని ఆయన చెప్పారు.

భారతదేశ ప్రాసెసింగ్ పరిశ్రమలో సౌదీ అరేబియా పెట్టుబడులు వ్యవసాయం మరియు ఆహార భద్రతకు గొప్ప డ్రైవర్‌గా నిలుస్తాయని ఆయన అన్నారు. అదేవిధంగా, ఫార్మా రంగానికి అపారమైన సామర్థ్యం ఉందని శ్రీ గోయల్ తెలిపారు. సౌదీ అరేబియా మరియు భారతదేశ నియంత్రణ అధికారుల మధ్య మరింత అవగాహన ఫార్మా పరిశ్రమలకు సహాయపడుతుందని ఆయన అన్నారు. సౌదీలో నివసిస్తున్న వారు భారతీయ ఔషధాలను సులభంగా పొందాలని, ఇది సౌదీ అరేబియాలో పెట్టుబడులు పెట్టడానికి భారతీయ ఫార్మా కంపెనీలను ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు.

భారత ప్రమాణాల సంస్థచే గ్రామపంచాయితీల ద్వారా నాణ్యతా ప్రమాణాలపై దేశ ప్రజలలో అవగాహన కార్యక్రమాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:భారత ప్రమాణాల సంస్థ ?బిఐఎస్, భారతీయ ప్రమాణాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అవగాహనక కల్పించేందుకు , ప్రమాణాలను పాటింప చేసేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను అమలు చేయడంలో భాగంగా భారత ప్రమాణాల సంస్థ దేశవ్యాప్తంగా గల గ్రామ పంచాయతీ అధ్యక్షులు, కార్యదర్శులకు దర్శులకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టింది.

భారత ప్రమాణాల సంస్థ ? బిఐఎస్ జాతీయ స్థాయిలో గల ప్రమాణాల సంస్థ. ఇది వివిధ ఉత్పత్తులకు సంబంధించిన ప్రమాణాలను నిర్దేశిస్తుంది. అలాగే ఆయా ఉత్పత్తులు,సేవలు నిర్దేశిత ప్రమాణాలకు తగినట్టు ఉన్నాయా లేదా అన్నది పరిశీలిస్తుంది., పౌరుల మేలును,పర్యావరణ హితాన్ని , దృష్టిలో ఉంచుకుని వివిధ ఉత్పత్తుల నాణ్యత, సేవలు మొత్తంగా నిర్దేశిత ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా చూస్తుంది. ఇందుకు తగిన అవగాహన కల్పించేందుకు బిఐఎస్ అవగాహనా కార్యక్రమాలు చేపడుతోంది.

ఈ అవగాహనా కార్యక్రమాల ప్రధాన లక్ష్యం, గ్రామ పంచాయితీలు భారత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన ప్రమాణాల ప్రాధాన్యతను గుర్తించేలా చూడడం.అలాగే ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు గ్రామస్థాయిలో అమలు చేయడంలో ఈ ప్రమాణాలు పాటించేలా చూసేందుకు అవగాహన కల్పించడం. గ్రామపంచాయితీలు బిఐఎస్ ప్రమాణాలను పాటించే సంస్కృతిని పెంపొందించి, తద్వారా ప్రజలు ప్రయోజనం పొందేట్టు చూడడం దీని ఉద్దేశం. వివిధ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయితీలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంటాయి .

-1.2.4 లక్షల గ్రామపంచాయితీలలో కార్యక్రమాలు: బిఐఎస్ దేశవ్యాప్తంగా గల అన్ని గ్రామపంచాయితీలను తన కార్యక్రమాల ద్వారా చేరుకుంది. గ్రామ పంచాయితీలకు భారతప్రమాణాల సంస్థ రూపొందించిన సమాచార అవగాహనా పుస్తకాన్ని అందజేశారు.కేంద్ర ,రాష్ట్రప్రభుత్వాలు అమలు చేసే వివిధ పథకాలు, కార్యక్రమాలలో బిఐఎస్ ప్రమాణాలు పాటించేట్టు చూసే ఆవశ్యకత గురించి ఇందులో పేర్కొనడం జరిగింది.

అవగాహనా వర్క్ షాప్ లు:

-గ్రామపంచాయితీ అధ్యక్షులు, కార్యదర్శులకు రాష్ట్ర, జిల్లా స్థాయి పాలనాయంత్రాంగాల సమన్వయంతో శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ శిక్షణా కార్యక్రమాలను బి.ఐ.ఎస్ కు చెందిన 38 బ్రాంచి కార్యాలయాల ద్వారా ఏర్పాటు చేస్తున్నారు.

ఈ చర్యల ద్వారా ప్రయోజనం:

-నాణ్యత, భద్రత పెంపు: భారత ప్రమాణాల సంస్థ నిర్దేశించిన ప్రమాణాలు పాటించడం వల్ల,ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల అమలు గ్రామస్థాయిలో నాణ్యమైనవిగా ఉంటాయి.

-వినియోగదారుల రక్షణ : వివిధ ఉత్పత్తులు, సేవలకు సంబంధించి, బిఐఎస్ ప్రమాణాలు పాటించడం వల్ల వినియోగదారులు నాణ్యతలేని ఉత్పత్తులు పొందకుండా, తగిన భద్రత లేని ఉత్పత్తులు తీసుకోకుండా ఉండడానికి వీలు కలుగుతుంది.

-పర్యావరణ పరిరక్షణ : బిఐఎస్ ప్రమాణాలు పాటించడం పర్యావరణానికి మేలు చేస్తుంది. దీనితో పర్యావరణంపై వ్యతిరేక ప్రభావం పడకుండా ఉంటుంది.

-సామర్థ్యాల నిర్మాణం: బిఐఎస్ వర్క్ షాప్లు గ్రామపంచాయితీ సిబ్బందికి సాధికారత కల్పించేందుకు , వారికి తగిన సమాచారం అందించడమే కాక, ప్రమాణాలు పాటించేలా చేసేందుకు అవసరమైన ఉపకరణాల గురించి తెలియజేయడం జరుగుతుంది.

దేశప్రగతి: ప్రమాణాలు పాటించడం ద్వారా దేశప్రగతికి వీలు కలుగుతుంది. అన్ని రంగాలలో నాణ్యతా ప్రమాణాల సంస్కృతి, భద్రత దేశ సుసంపన్నతకు,పురోగతికి దారితీస్తుంది.

బిఐఎన్ కేర్ యాప్ పై అవగాహన: వినియోగదారులకు సాధికారత కల్పించేందుకు బిఐఎస్ సంస్థ, బిఐఎన్ కేర్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఇది ఆండ్రాయిడ్, ఐఒఎస్ ప్లాట్ ఫారంలలో అందుబాటులో ఉంటుంది. వినియోగదారులు ఈ యాప్ ద్వారా భారత ప్రమాణాల సంస్థకు సంబంధించిన సమాచారం పొందవచ్చు.అలాగే తప్పనిసరి సర్టిఫికేషన్ కింద గల ఉత్పత్తుల వివరాలు తెలుసుకోవచ్చు. బిఐఎస్ సర్టిఫికేట్ పొందిన తయారీదారుల జాబితా, సర్టిఫికేట్ పొందిన సంస్థల ఉత్పత్తుల గురించి తనిఖీ, వినియోగదారు సంతృప్తి చెందకపోతే ఫిర్యాదు చేయడానికి వెసులుబాటు వంటివి ఇందులో ఉన్నాయి.

బిఐఎన్ వర్క్ షాపులు నిర్వహించడానికి రాష్ట్ర, జిల్లాస్థాయి సంబంధిత విభాగాలు తమ సహకారాన్ని అందజేయాల్సిందిగా బిఐఎన్ పిలుపునిచ్చింది. ఇది క్షేత్రస్థాయిలో నాణ్యతా ప్రమాణాలను అమలు చేయడానికి పనికివస్తుంది.తద్వారా నాణ్యమైన మౌలికసదుపాయాల కల్పనకు వీలుకలుగుతుంది.

గ్రామీణప్రాంతాలలో , ఉమ్మడి చర్యల ద్వారా నాణ్యతా ప్రమాణాలను అమలు చేసినట్టయితే, ఇదిపౌరుల ప్రయోజనాలను కాపాడడమే కాక,దేశపురోగతి సాధించడానికి తొడ్పడుతుందని బి.ఐ.ఎస్ పేర్కొంది.

'భారత్: ప్రజాస్వామ్య మాత' భారతీయ ప్రజాస్వామ్య నైతికత సారాంశాన్ని సూచిస్తుంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:జీ 20 శిఖరాగ్ర సదస్సు కోసం ఐ టీ పి ఓ హాల్ నంబర్ 14 (ఫోయర్ ఏరియా)లో 'భారత్: ప్రజాస్వామ్య మాత' పై భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 8-10 సెప్టెంబర్ 2023లలో ప్రదర్శనను నిర్వహించింది. ఈ సంగ్రహ అనుభవం మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను ప్రదర్శించింది.

ఆమె స్వతంత్ర, విముక్త,ఆత్మ విశ్వాసంతో, ఆత్మస్థైర్యం తో ప్రపంచాన్ని సూటిగా చూస్తోంది. ఆమె పశ్చిమ భారతదేశంలోని మహిళలు ప్రతిరోజూ ధరించే ఆభరణాల వంటి ఆభరణాలను ధరిస్తుంది. శిల్పం యొక్క అసలు ఎత్తు 10.5 సెం.మీ. అయితే ప్రతిరూపం 5 అడుగుల ఎత్తు మరియు 120 కిలోల బరువు కాంస్యంతో రూపొందించబడింది.

భారతదేశంలో ప్రజాస్వామ్య చరిత్రను సందర్శకులు 26 ఇంటరాక్టివ్ ప్యానెల్‌ల ద్వారా 16 విభిన్న భాషలలో చదవవచ్చు మరియు ఆడియోను వినవచ్చు. ప్యానెల్‌లలో స్థానిక స్వపరిపాలన, ఆధునిక భారత దేశంలో ఎన్నికలు, కృష్ణదేవరాయలు, జైన ధర్మం తదితరాలు ఉన్నాయి. ప్రదర్శనను జీ 20 అప్లికేషన్‌లో డిజిటల్‌గా పొందవచ్చు.

ప్రజాస్వామ్యం భారతదేశంలో పురాతన భావన. భారతీయ మౌలికతాలు కూడా నిర్ణయాధికారంలో విలువల ప్రకారం ప్రజాస్వామ్యం భావన అంటే సమాజంలో స్వేచ్ఛ, ఆమోదయోగ్యత, సమానత్వం మరియు కలుపుగోలు సమ్మిళితం వంటివి వాటి విలువలు. ఇది పౌరులు నాణ్యమైన మరియు గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అనుమతిస్తుంది. అందుబాటులో ఉన్న తొలి పవిత్ర గ్రంథాలైన ఋగ్వేదం మరియు అథర్వవేదం, సభ, సమితి మరియు సన్సద్ వంటి భాగస్వామ్య సంస్థలను సూచిస్తాయి, చివరి పదం ఇప్పటికీ మన పార్లమెంటును సూచిస్తుంది. ఈ దేశ ఇతిహాసాలైన రామాయణం మరియు మహాభారతం ప్రజలను భాగస్వామ్యం చేయడం గురించి మాట్లాడుతున్నాయి. పరిపాలించే అధికారం అర్హత లేదా ఉమ్మడి ఏకాభిప్రాయం ద్వారా పొందబడుతుంది కానీ వంశపారంపర్యంగా కాదు అని భారతీయ వచన సాహిత్య ఉదాహరణలలో కూడా ఉంది. పరిషత్ మరియు సమితి వంటి వివిధ ప్రజాస్వామిక సంస్థలలో ఓటరు యొక్క చట్టబద్ధతపై నిరంతరం చర్చలు జరుగుతూనే ఉన్నాయి. భారతీయ ప్రజాస్వామ్యం సత్యం, సహకారం, సహాయం, శాంతి, సానుభూతి మరియు సామూహిక ప్రజా బలం అనే నిజమైన ఉత్సవ ప్రకటన.

కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో చికోటి ప్రవీణ్ ప్రత్యేక పూజలు

హైదరాబాద్, సెప్టెంబర్ 12: కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో చికోటి ప్రవీణ్ కుమార్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు చికోటి ప్రవీణ్ కుమార్, ఆయన బృందాన్ని ఆశీర్వదించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ? ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు చికోటి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలిపారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బరిలో పోటీల్లో ఉంటారా అని అడగ్గా పార్టీ ఏది ఆదేశిస్తే అది చేస్తానని తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో పూజలు చేసిన అనంతరం భారీ ర్యాలీగా బాణసంచా, డప్పు వాయిద్యాలతో ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాంపల్లి రాష్ట్ర కార్యాలయానికి చేరుకోనున్నట్లు తెలిపారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు చేసిన వ్యాఖ్యలను చికోటి ప్రవీణ్ కుమార్ ఖండించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆయన మాట్లాడారని పేర్కొన్నారు.

అకౌంట్స్ క్లోజ్ అయిన రైతులకు కొత్త అకౌంట్స్ ఓపెన్ చేసి రుణాలందించాలి- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, సెప్టెంబర్ 12:(నేటి నిజం ప్రతినిధి):మంగళవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి బ్యాంకర్స్ (డిసిసి/ డి ఎల్ ఆర్ సి) సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ సందర్భముగా బ్యాంకుల్లో నిర్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రుణమాఫీ పథకం పొందడానికి రుద్దయిన రైతుల అకౌంట్స్ పునరుద్ధరించి రైతులకు రుణమాఫీ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్స్ కు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ బ్యాంకు ప్రతినిధులతో మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ లోన్ త్వరగా అందించాలని, ఇప్పటి వరకు బ్యాంకర్లు రైతులకు రుణ మాఫీ లోన్ లక్ష్యాన్ని చేరుకోలేదని అన్నారు. వ్యవసాయశాఖకు ప్రతిపాదించిన రైతులకు ఋణమాఫీ నగదు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖకు, బ్యాంకర్లకు సూచించారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగివుండేలా చర్యలు తీసుకోవాలని, జీరో బ్యాలెన్స్ అకౌంట్స్ ఓపెన్ చేసి డిజిటల్ బ్యాంకింగ్ సేవలందించాలని సూచించారు. జిల్లాలోని ఓటర్ల జాబితాల ననుసరించి బ్యాంక్ ఖాతాలు లేనివారిని గుర్తించాలని తెలిపారు. ఈ నెలాఖరులోగా రైతు ఋణ మాఫీ నగదు లబ్దిదారులకు అందేలా చూడాలని, పంట ఋణాలు ఈ నెలాఖరులోగా రెన్యువల్ చేయాలని సూచించారు. పట్టణాభి వృద్ధి కి సంబంధించి 366 స్వయం సహాయక సంఘాలకు ఋణము అందించే లక్ష్యం 3102. 65 కోట్లకు గాను , 137 సంఘాలకు 1148. 90 కోట్లు అందించడం జరిగిందని తెలిపారు . ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేవరకు వరకు మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేయాలనీ అధికారు లను బ్యాంకర్స్ ను ఆదేశించారు. గ్రామీణాభి వృద్ధి సంస్థకు సంబంధించి బ్యాంక్ లింకేజీ గత సంవత్సరంలో 100 శాతం లక్ష్యాన్నిచేరుకోవడం జరిగిందని ఈ ఆర్థిక సంవత్సరం లో సమాఖ్య సబ్యులకు లోన్ 580 కోట్లు రూపాయలు అందించాల్సివుందని , ప్రతి నెల సమాఖ్య సభ్యులు నగదు జమచేస్తున్నారని, వారి అర్హతను బట్టి లోన్ మంజూరు చేయాలనీ బ్యాంకర్స్ ను ఆదేశించారు .

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, సెప్టెంబర్ 12: (నేటి నిజం ప్రతినిధి): జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం డిపిఆర్సీ భవన సమావేశ మందిరంలో అధికారులతో భూసేకరణ ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో వివిధ ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నట్లు, వాటికి భూసేకరణ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

కొనిజర్ల మండలం గుబ్బకుర్తిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకుగాను 234.24 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని, ఇప్పటి వరకు 113.25 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు ఆయన తెలిపారు. భూసేకరణ పూర్తయిన చోట పంటలు వేయకుండా అవగాహన కల్పించాలని, భూముల స్వాధీనం చేసుకోవాలని ఆయన అన్నారు. రోడ్లు, భవనాల శాఖచే సిరిపురం-లక్ష్మీపురం హైలెవల్ వంతెన, ముజ్జుగూడెం రోడ్డు నిర్మాణానికి భూసేకరణ కు నిధులు జమచేయాలన్నారు. సింగరేణి మండలం అప్పాయిగూడెం వద్ద నాబార్డ్ గోడౌన్ల కు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. 3వ రైల్వే లైన్ కొరకు జిల్లాలో 141.23 ఎకరాల భూసేకరణ కుగాను 122.21 ఎకరాల భూసేకరణ పూర్తయినట్లు ఆయన తెలిపారు. గోవిందాపురం, ఖమ్మం, బురహాన్ పురం వద్ద కట్టడాల వాల్యుయేషన్ పూర్తిచేయాలని ఆయన అన్నారు. సింగరేణి మండలం గాంధీపురం రైల్వే స్టేషన్ విస్తరణకు ప్రిలిమినరి నోటిఫికేషన్ జారిచేసినట్లు, ప్రిలిమినరి డిక్లరేషన్ వెంటనే చేపట్టాలన్నారు. నేషనల్ హైవే ప్రాజెక్టుల్లో కట్టడాల వాల్యుయేషన్, నష్టపరిహారం చెల్లింపులు వెంటనే పూర్తి చేయాలన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంకు ప్రాధాన్యం ఉన్నచోట భూసేకరణకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలని, నిర్ణీత సమయంలో పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ఎస్డీసి రాజేశ్వరి, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, కలెక్టరేట్ భూసేకరణ విభాగ పర్యవేక్షకులు రంజిత్, ఇర్రిగేషన్, నేషనల్ హైవే, రోడ్లు భవనాలు, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించిన కలెక్టర్

నిజామాబాద్, సెప్టెంబర్ 12:అస్వస్థతకు గురై నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భీంగల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరామర్శించారు. మంగళవారం ఉదయం ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్, విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను వాకబు చేశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని, బాలికలందరూ పూర్తి స్థాయిలో కోలుకునేంత వరకు నిరంతర పర్యవేక్షణలో ఉంచాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ కు సూచించారు. అన్ని వార్డుల్లో తిరుగుతూ చికిత్స పొందుతున్న బాలికల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. జరిగిన సంఘటన గురించి బాలికలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.సోమవారం రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాల గురించి ఆరా తీశారు. ఎలాంటి ప్రమాదం లేదని బాలికలకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. రాత్రి 9.30 గంటల ప్రాంతంలో విద్యార్థినులు భోజనం చేసిన తరువాత కలుషిత ఆహారం కారణంగా కొంతమంది కడుపు నొప్పి, వాంతులు చేసుకోవడంతో వారిని హుటాహుటిన భీంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేశారన్నారు. మెరుగైన వైద్యం కోసం 103మంది బాలికలను జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారని, ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి బాగుందని, ఎవరికీ ఎలాంటి ప్రమాదం లేదని కలెక్టర్ తెలిపారు.

వైద్యులు, సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థినులు కోలుకుంటున్నారని, ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగైన మీదట విద్యార్థినులను డిశ్చార్జ్ చేస్తారన్నారు. భీంగల్ కస్తూర్బా విద్యాలయంలో ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయించామని తెలిపారు. కలుషిత ఆహారం కారణంగా బాలికలు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చామని, సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్.వి.దుర్గాప్రసాద్, ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, మెప్మా పీ.డి రాజేందర్, తదితరులు ఉన్నారు.

ప్రాచీన భారతీయ సముద్ర సంప్రదాయాన్ని పునరుజ్జీవింపజేసేలా స్క్రిప్ట్ షిప్ కీల్ లేయింగ్ వేడుక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:భారతదేశానికి గొప్ప సముద్రయానపు సంప్రదాయం ఉంది. ఇది అనేక సహస్రాబ్దాల నాటిది. ఈ పురాతన సముద్ర అద్భుతం - కుట్టిన ఓడ యొక్క పునరుద్ధరణతో మరోసారి సజీవంగా రావడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం చేపట్టిన మహత్తర చొరవతో ఇది సాకారం కానుంది. భారతదేశానికి చెందిన భారత నావికాదళం, సాంస్కృతిక శాఖ, గోవాకు చెందిన మెస్సర్స్ హోడి ఇన్నోవేషన్స్ దీనిని మరోసారి ముందుకు తీసుకురానుంది. నావికాదళం, సాంస్కృతిక శాఖ, గోవాకు చెందిన మెస్సర్స్ హోడి ఇన్నోవేషన్స్ పురాతన సముద్ర వాణిజ్య మార్గాలలో ఒకప్పుడు మహాసముద్రాలలో ప్రయాణించిన ఓడలను గుర్తుకు తెచ్చే పురాతన కుట్టిన ఓడను పునర్నిర్మించడానికి సహకరిస్తున్నాయి. భారతదేశ సాంస్కృతిక మరియు నాగరికత వారసత్వంలో లోతుగా పొందుపరచబడిన ఈ విశేషమైన ప్రయత్నం మన దేశం యొక్క గొప్ప నౌకానిర్మాణ వారసత్వానికి చిహ్నం. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను రూపొందించడంలో విస్తృతమైన పరిశోధన మరియు విస్తృత విషయ నిపుణులతో సంప్రదింపులు కీలకంగా ఉన్నాయి. ఈ చొరవ బహుళ మంత్రిత్వ శాఖల పరిధిలోని సహకార ప్రయత్నాన్ని సూచిస్తుంది. భారతీయ నావికాదళం ఓడ రూపకల్పన మరియు నిర్మాణాన్ని పర్యవేక్షిస్తోంది మరియు పురాతన సముద్ర వాణిజ్య మార్గాలలో నౌకను నడుపుతోంది. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్ట్‌కు పూర్తిగా నిధులు సమకూర్చింది,

అయితే షిప్బిల్డింగ్ మంత్రిత్వ శాఖ మరియు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అంతర్జాతీయ ప్రయాణాన్ని నిరంతరాయంగా అమలు చేయడానికి ప్రాజెక్ట్‌కు మద్దతునిస్తాయి.

ఈ ప్రాజెక్ట్ 14 డిసెంబర్ 2022న స్మారక ప్రాజెక్ట్‌గా గౌరవనీయులైన హోం మంత్రి అధ్యక్షతన నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీచే ఆమోదించబడింది. భారతీయ నావికాదళానికి చెందిన డైరెక్టరేట్ ఆఫ్ నేవల్ ఆర్కిటెక్చర్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో అనేక రౌండ్ల చర్చలు జరిపింది. పురాతన కుట్టిన నిర్మాణం కోసం 18 జూలై 2023న గోవాలోని మెస్సర్స్ హోడి ఇన్నోవేషన్స్‌తో త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయడంతో ఇది ముగిసింది. ఈ నౌక నిర్మాణపు కుట్టు పనిని శ్రీ కుట్టిన ఓడ నిర్మాణంలో నిపుణుడు బాబు శంకరన్ నేతృత్వంలోని సంప్రదాయ నౌకాదారుల బృందం చేపడుతుంది. పురాతన కాలం నాటి ఈ సాంకేతికతను ఉపయోగించి, చెక్క వలకలు పొట్టు ఆకారానికి అనుగుణంగా సంప్రదాయ స్టీమింగ్ పద్ధతిని ఉపయోగించి ఆకృతి చేయబడతాయి. పురాతన భారతీయ నౌకానిర్మాణ పద్ధతికి సమానమైన కొబ్బరి పీచు, రెసిన్ మరియు చేప నూనెతో కలిపి సీలు చేసి, త్రాడులు/తాళ్లను ఉపయోగించి ప్రతి ప్లాంక్ మరొకదానికి కుట్టబడుతుంది. ఓడ సిద్ధమైన తర్వ

సమానమైన, సుస్థిర విద్యకు ప్రపంచం నిబద్ధతను న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్ పునరుద్ఘాటించింది - శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:భారతదేశ కాలాతీత స్ఫూర్తి 'వసుధైవ కుటుంబకమ్'కు అనుగుణంగా జి 20 దార్శనిక నాయకత్వంతో ఈ భూమిపై కలిసి జీవించే ఈ ఒకే కుటుంబానికి ఒకే భవిష్యత్తును నిర్ధారించడానికి మానవ కేంద్రీకృత విధానాన్ని తీసుకువచ్చిన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ప్రగాఢ కృతజ్ఞతలు , హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆఫ్రికన్ యూనియన్ (ఎయు)ను ఈ ప్రతిష్టాత్మక సమూహంలో విజయవంతంగా చేర్చడంలో, జి 20 ను నిజంగా ప్రజాస్వామ్యీకరించడంలో, గ్లోబల్ సౌత్ గొంతుకు బలాన్ని ఇవ్వడంలో భారతదేశ నాయకత్వం ద్వారా ఈ సమ్మిళిత దార్శనికత సాకారమైంది. ఏకాభిప్రాయం, భాగస్వామ్యం, సహకారం ఆధారంగా ప్రపంచ క్రమాన్ని మార్చినందుకు భారత జి 20 అధ్యక్ష బాధ్యత ఫలవంతమైనదిగా ప్రశంసనీయమని శ్రీ ప్రధాన్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

జి 20 కింద విద్యా ప్రాధాన్యతల గురించి శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ, ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్రం (ఎఫ్ఎల్ఎన్), సాంకేతిక ఆధారిత అభ్యాసం, జీవితకాల అభ్యసన కోసం సామర్థ్యాలను పెంపొందించడం, పని భవిష్యత్, భాగస్వామ్యం ద్వారా పని మరియు పరిశోధన , ఆవిష్కరణలను బలోపేతం చేయడం వంటి కీలక రంగాలపై చర్చలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్ విద్య ద్వారా సమానమైన , సుస్థిర భవిష్యత్తు కోసం పనిచేయడానికి ప్రపంచ సంకల్పాన్ని పునరుద్ధరించిందని, దీనికి రోడ్ మ్యాప్ ను అందించిందని అన్నారు. జి 20 ఆర్కిటెక్చర్ కింద ప్రపంచ విద్యా ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అందించిన దార్శనిక నాయకత్వాన్ని , స్పష్టమైన కథనాన్ని శ్రీ ప్రధాన్ ప్రశంసించారు. దీని ఫలితంగా భారతదేశ విద్య, నైపుణ్య పర్యావరణ వ్యవస్థకు ప్రపంచ గుర్తింపు లభించిందని, మన జాతీయ విద్యా విధానం 2020 ప్రధాన సూత్రాలు, ప్రాధాన్యతలకు ఆమోదం లభించిందని ఆయన అన్నారు.

డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్, జస్ట్ గ్రీన్ ట్రాన్సిషన్, మహిళల నేతృత్వంలో అభివృద్ధి అనే మూడు యాక్సిలరేటర్లపై ఎడ్యుకేషన్ వర్కింగ్ గ్రూప్ ప్రాధాన్యాలను లీడర్స్ డిక్లరేషన్ ప్రతిబింబిస్తోందని మంత్రి తెలిపారు. నాణ్యమైన విద్యతో సహా నిర్ణయాలు తీసుకునేవారిగా మహిళల అర్థవంతమైన భాగస్వామ్యాన్ని పెంపొందించాలనే నిబద్ధత ను ఇది ప్రతిబింబిస్తుంది; విద్యతో సహా డిజిటల్ పబ్లిక్ఇన్ఫ్రాస్ట్రక్చర్ను అభివృద్ధి చేయడం , ఎల్ఐఎఫ్ ఇని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టింది. మన ప్రధాన మంత్రి పోషణ్ కార్యక్రమం లక్ష్యమైన పాఠశాల భోజన కార్యక్రమాల్లో అందుబాటు, సరసమైన, సురక్షితమైన , పోషక ఆహారం , ఆరోగ్యకరమైన ఆహారానికి మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని లీడర్స్ డిక్లరేషన్ లో ప్రముఖంగా పేర్కొన్నందుకు ప్రధాన మంత్రికి శ్రీ ప్రధాన్ కృతజ్ఞతలు తెలిపారు.

లీడర్స్ డిక్లరేషన్ లో పొందుపరిచిన విద్యకు సంబంధించిన ఈ క్రింది అంశాలను విద్యాశాఖ మంత్రి వివరించారు.

మన విద్యా వ్యవస్థలను మార్చడానికి, 21 వ శతాబ్దం సవాళ్లకు ప్రతిస్పందించడానికి మానవ మూలధన అభివృద్ధికి మద్దతు ఇవ్వడంలో పెట్టుబడి ప్రాముఖ్యత గుర్తించబడింది.

ఎస్ డి జి 4 – నాణ్యమైన విద్య (క్వాలిటీ ఎడ్యుకేషన్) కు నిబద్ధతలో భాగంగా, పాఠశాలల పాత్ర , అభ్యాసకులందరి నవోదు , విద్యార్థులు ముఖ్యంగా దుర్బల వర్గాల వారు మధ్యలో మానకుండా రిటెన్షన్ పెంచాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు,

2030 నాటికి అభ్యాసకులందరూ ప్రాథమిక నైపుణ్యాలను పొందేలా తక్షణ , సమిష్టి చర్య అవసరమని, 2 లేదా 3 తరగతుల నాటికి చదవడం గణితం చేయలేని పిల్లల ముఖ్యంగా బాలికలు , వైకల్యం ఉన్న పిల్లల శాతాన్ని తగ్గించడం పునరుద్ఘాటించబడింది. ఇది భారతదేశ నిపుణ న భారత్ కార్యక్రమం సారాంశం.

అభివృద్ధి చెందుతున్న ధోరణులు, విద్యలో డిజిటల్ సాంకేతిక పరిష్కారాల వాడకంలో మారుతున్న నమూనాలు, సరసమైన , అందుబాటులో ఉన్న అభ్యాస వనరులను అభివృద్ధి చేయడానికి వీలుగా డిజిటల్ సాంకేతికతల పరివర్తన సామర్థ్యం , సంస్థలు, ఉపాధ్యాయుల సామర్థ్యాలను పెంచాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉండాల్సిన అవసరాన్ని, విద్యలో డిజిటల్ పబ్లిక్ఇన్ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) నిర్మాణంపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని కూడా నొక్కిచెప్పారు. స్వయం, దీక్ష వంటి కార్యక్రమాల ద్వారా భారత్ దీన్ని చేస్తోంది.

స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ అప్ స్కిల్లింగ్ పై దృష్టి సారించి జీవితకాల అభ్యసనను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పాన్ని లీడర్స్ డిక్లరేషన్ లో ప్రముఖంగా పేర్కొన్నారు. సమ్మిళిత వృద్ధి, సుస్థిర అభివృద్ధి , డిజిటల్ మార్పుకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి కోసం ఏకీకృత ఫ్రేమ్ వర్క్ అవసరాన్ని గుర్తించింది. పి ఎం కె వి వై, యూనివర్సిటీలలో స్కిల్ సెంటర్లు, ఇతర కార్యక్రమాల ద్వారా మనం దీన్ని చేపడుతున్నాం.

జాయింట్/డ్యూయల్, ట్విన్నింగ్ డిగ్రీ ప్రోగ్రామ్స్, విద్యార్థులు, అధ్యాపకుల చలనశీలతను పెంచడం వంటి ఉమ్మడి అకడమిక్, రీసెర్చ్ కార్యక్రమాల ద్వారా ఉన్నత విద్యా సంస్థల మధ్య పరిశోధన, ఆవిష్కరణల్లో సహకారాన్ని బలోపేతం చేయాల్సిన ప్రాముఖ్యతను లీడర్స్ డిక్లరేషన్ గుర్తించింది.

జి 20 ఎడ్యుకేషన్ వర్కింగ్ గ్రూప్ సమావేశాలకు తదుపరి తీసుకుంటున్న అనంతర చర్యలపై శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ, అనేక దేశాలతో పరిశోధనా భాగస్వామ్యాలు చురుకుగా జరుగుతున్నాయని తెలియజేశారు. కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి కౌన్సిల్), అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ యూనివర్సిటీస్ (ఎఎయు) మధ్య రెండు దేశాల లోని ప్రముఖ పరిశోధన, ఉన్నత విద్యా సంస్థలను ఏకటాటి పైకి తెచ్చే ఇండో – యు ఎస్ గ్లోబల్ ఛాలెంజస్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి ఉమ్మడి కార్యక్రమాల ద్వారా ఇది ప్రతిబింబిస్తోంది. సుస్థిర ఇంధనం, వ్యవసాయం, ఆరోగ్యం , మహమ్మారి సన్నద్ధత, సెమికండక్టర్ టెక్నాలజీ, తయారీ, అధునాతన పదార్థాలు, టెలికమ్యూనికేషన్స్, కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ సైన్స్ లో సహకారాన్ని విస్తరించడం ద్వారా సైన్స్ – టెక్నాలజీలో కొత్త సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడం ఈ ఒప్పందం ఉద్దేశం. న్యూయార్క్ విశ్వవిద్యాలయం–టాండన్, ఐఐటి కాన్పూర్ అడ్వాన్స్ డ్ రీసెర్చ్ సెంటర్, బఫెలోలోని స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ న్యూయార్క్ , ఐఐటి ఢిల్లీ, కాన్పూర్, జోధ్ పూర్ , బిహెచ్ యుల మధ్య క్లిష్టమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల రంగాలలో సంయుక్త పరిశోధనా కేంద్రాలు, చికాగో క్వాంటమ్ ఎక్స్ఛేంజ్ లో ఐఐటి బాంబే చేరడం , ఇండియా–యుఎస్ డిఫెన్స్ అక్సెలరేషన్ ఎకోసిస్టమ్ (ఇండస్–ఎక్స్) ప్రారంభం వంటి అనేక కొత్త , అభివృద్ధి చెందుతున్న బహుళ–సంస్థాగత సహకార విద్యా భాగస్వామ్యాలను కూడా మనం చూస్తున్నాము

నైపుణ్య రంగంలో నైపుణ్యం , అర్హత అవసరాల ఆధారంగా వృత్తుల అంతర్జాతీయ రిఫరెన్స్ వర్గీకరణను సృష్టించడం ద్వారా సభ్య దేశాలతో బహుళజాతి ప్రమాణాలను శానిటైజ్ చేయడం ఒక ప్రధాన దృష్టి అంశం, ఇది మెరుగైన క్రాస్–కంట్రీ పోలిక , అర్హతల పరస్పర గుర్తింపుకు దారితీస్తుంది. ఈ నిబద్ధతలో మూల , గమ్య దేశాలకు పరస్పరం ప్రయోజనం చేకూర్చే సమర్థంగా నిర్వహించబడే, క్రమబద్ధమైన , నైపుణ్య ఆధారిత వలస మార్గాల ఏర్పాటుకు ప్రతిజ్ఞ ఉంది. ఈ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి, ప్రపంచ నైపుణ్య అంతరాలను గుర్తించడం , వాటిని పరిష్కరించడానికి ఉద్దేశించిన విధానాలకు ప్రాధాన్యత ఇవ్వడంపై దృష్టి సారించారు, ఇందులో జాతీయ గణాంక డేటాను బలోపేతం చేయడం , అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), ఒఇసిడి స్కిల్స్ ఫర్ జాబ్స్ డేటాబేస్ లను జి 20 దేశాలకు విస్తరించడం ఉన్నాయి.

ప్రపంచ నైపుణ్య అంతరాలను పర్యవేక్షించడానికి , కొలవడానికి ఐఎల్ఓ, ఒఇసిడి 12 ప్రాథమిక , 14 పొడిగించిన సూచికలను ప్రతిపాదించాయి. ఈ సూచికలను జి 20 దేశాలు అంగీకరించాయి. అంగీకరించిన సూచికల ఆధారంగా జి 20 దేశాలలో ప్రపంచ నైపుణ్య అంతరాలను పర్యవేక్షించడానికి ,కొలవడానికి జోక్యాన్ని అమలు చేయడానికి ఐఎల్ఓ ,ఒఇసిడి బాధ్యత వహిస్తాయి.

భారతదేశ జి 20 అధ్యక్ష పదవి మన విద్యా ప్రాధాన్యతలను, సందర్భోచిత వాస్తవాలను, జాతీయ చొరవలను ఎలా అందించిందో, దీర్ఘకాలిక వ్యవస్థాగత విధాన దృక్పథాన్ని ప్రదర్శించడానికి ఒక వేగాన్ని, వేదికను ఎలా అందించిందో శ్రీ ప్రధాన్ వివరించారు. సహకారం, విజ్ఞాన భాగస్వామ్యం, సృజనాత్మక విధానాలను పెంపొందించడం ద్వారా, భారతదేశం, దాని జి 20 భాగస్వాములు భవిష్యత్తు విద్య , శిక్షణా వ్యవస్థలపై సమన్వయ చర్యను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రేరణను సృష్టించారని ఆయన అన్నారు.

ఇంధన రంగంలో సహకారం కోసం ఒప్పందంపై సంతకాలు చేసిన భారత్, సౌదీ అరేబియా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12: ఇంధన రంగంలో సహకారం పై భారత్, సౌదీ అరేబియా అవగాహనా పత్రంపై సంతకాలు చేశాయి. భారత గణతంత్ర ప్రభుత్వం, కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియా మధ్య ఈ ఎంఒయుపై 10 సెప్టెంబర్ 2023న న్యూఢిల్లీలో భారత దేశం తరుపున కేంద్ర నూతన ద పునరావృత ఇంధన, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ ఆర్.కె. సింగ్, కింగ్డమ్ సౌదీ అరేబియా తరుపున సౌదీ ఇంధన మంత్రి హిజ్ హైనెస్ అబ్దుల్ అజీజ్ బిన్ సల్మాన్ అల్ –సౌద్ సంతకాలు చేశారు. అవగాహన పత్రం ప్రకారం భారత్, సౌదీ అరేబియాలు దిగువన పేర్కొన్న రంగాలలో సహకరించు కోనున్నాయిః

పునరావృత ఇంధనం, ఇంధన సామర్థ్యం, హైడ్రోజెన్, ఇరు దేశాల మధ్య విద్యుత్, గ్రిడ్ అనుసంధానం, పెట్రోలియం, సహజ వాయువు, వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు, ఇంధన భద్రత.

పునరావృత ఇంధన రంగంలో ద్వైపాక్షిక పెట్టుబడులను ప్రోత్సాహం, విద్యుత్, హైడ్రోజెన్, నిల్వ; చమురు ద వాయువు.

పర్యావరణ మార్పు ప్రభావాన్ని తగ్గించేందుకు ఆవృత ఆర్థిక వ్యవస్థ, తత్సంబంధిత సాంకేతికలుః కర్బన గ్రహణం (కార్బన్ కాప్చర్), వినియోగం, నిల్వ .

ఇంధన రంగంలో డిజిటల్ పరివర్తనను, ఆవిష్కరణలను, సైబర్ భద్రతను, ఆర్టిఫిషియల్‌ను ప్రోత్సహించడం.

ఇంధన సరఫరా గొలుసులు, దాని సాంకేతికతలకు సంబంధించి అన్ని రంగాలకు చెందిన పదార్థాలు, ఉత్పత్తులు, సేవలను స్థానికీకరించడానికి రెండు దేశాల మధ్య గుణాత్మక భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయడంపై కృషి.

ఇంధన రంగంలో ప్రత్యేకత కలిగిన కంపెనీలతో సహకారాన్ని బలోపేతం చేయడం.

ఇరు దేశాలూ అంగీకారానికి వచ్చిన ఇంధన రంగానికి సంబంధించిన ఏవైనా క్షేత్రాలు.

ఇంధన రంగంలో భారత్, సౌదీ అరేబియా మధ్య బలమైన భాగస్వామ్యాన్ని అవగాహనా పత్రం అభివృద్ధి చేస్తుంది. వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో ఇంధన పరివర్తన, ప్రపంచ ఇంధన వ్యవస్థ పరివర్తన కోసం భారతదేశం చేస్తున్న ప్రయత్నాలకు అవగాహనా పత్రం మద్దతు ఇస్తుంది.

వేద వధువు వివాహానికి వెస్సో రూ.40 వేల ఆర్థిక సహాయం

విజయవాడ సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కృష్ణాజిల్లా పెనమలూరుకు చెందిన చేవూరి శ్రీనివాసాచారి శారద వైజయంతి వివాహానికి వెస్సో సంస్థ ఆర్థిక సహాయం అందించి తన ఔదర్యాన్ని చాటుకుంది. స్వర్ణకార వృత్తిలో చాలీచాలని ఆదాయం కారణంగా తమకు తెలిసిన ఆయుర్వేద వైద్యం చేస్తూ కుటుంబ పోషణ చేస్తూ ఉన్నారు. చేవూరి శ్రీనివాసాచారికి భార్య, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె మానసికంగా పెద్దగా ఎదుగుదల లేని అవివాహిత. వీరి చిన్న కుమార్తె శారద వైజయంతి వివాహం విజయవాడ పటమట బ్రహ్మం గారి గుడిలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం ప్రధాన సంచాలకులు బ్రహ్మశ్రీ అప్పలభక్తుల శివకేశవ రావు(శివశ్రీ) ద్వారా కూతురి వివాహ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించమని శ్రీనివాసాచారి వెస్సోని కోరారు.

జి 20 శిఖరాగ్ర సమ్మేళనంలో అందరి దృష్టిని ఆకర్షించిన ట్రైఫెడ్ హస్తకళాకారులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:న్యూఢల్లీలో జరిగిన జి 20 శిఖరాగ్ర సమ్మేళనం సందర్భంగా భారతీయ సుసంపన్న గిరిజన వారసత్వం, హస్తకళానైపుణ్యాలను, గిరిజన వ్యవమారాల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో, ట్రైఫెడ్' భారత గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి ఫెడరేషన్ ప్రదర్శించింది. గిరిజన హస్తకళాకారులు రూపొందిఆంచిన ఎన్నో అద్భుత ఉత్పత్తులను ఈ సందర్భంగా ప్రదర్శనకుపెట్టారు. ఇవి దేశంలోని వివిధ ప్రాంతాలలో తయారైనవి. వీటిని తిలకించి ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ప్రతినిధులు అబ్బురపడ్డారు. గిరిజనులు ఉత్పత్తి చేసిన వాటిని చూసి వారు వారి ప్రతిభని కొనియాడారు. శ్రీ పరేష్ భాయ్ జయంతి భాయ్ రాథ్వా, జి20 క్రాఫ్ట్స్ బజార్ లో ఫ్లితోరా ఆర్ట్‌కు సంబంధించి ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు.

ఫోటో: శ్రీ పరేష్ భాయ్ జయంతి భ?య్ రాథ్వా ఫ్లితోరా కళకు సంబంధించి ప్రత్యక్షంగా ప్రదర్శన ఇస్తున్న దృశ్యం.

ఈ సందర్భంగా పలు ఉత్పత్తులతో పాటు, పలు వస్తువులు ఈ సమావేశాలకు హాజరైన వారిని విశేషంగా ఆకర్షించాయి. అవి:

లోంగ్‌పి పాటరీ: మణిపూర్ లోని లోంగ్‌పి గ్రామం పేరుమీద తంగ్‌ఖుల& నాగా గిరిజన తెగ వారు ఒక విశేషమైన రీతిలో మట్టిపాత్రలు తయారు చేస్తారు. మామూలుగా మట్టి పాత్రలను కుమ్మరి చక్రాన్ని ఉపయోగించకుండా చేతితో వీటిన తయారు చేయడం వీరి ప్రత్యేకత. అన్నిరకాల మట్టిపాత్రల, కళాకృతుల రూపాలను వీరు చేతితోనే మలుస్తారు. ఇవి మట్టిరంగులో, నలుపు రంగులో ఉంటాయి. మట్టి వంటపాత్రలు,కెటిల్ లు,చిన్న పాత్రలు, మగ్‌లు , ట్రేలు తయారు చేస్తారు. గతంలో గోక్‌పి ట్రేడ్ మార్క్‌గా వెదురు హ్యాండిల్ ఉండేది. అయితే ఇప్పుడు రకరకాల డిజైన్ లు వచ్చాయి. వీరు తమ ఉత్పత్తుల సంఖ్యను పెంచడమే కాక, మట్టిపాత్రలు వస్తువులను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

–ఛత్తీస్ ఘడ్ వేణువులు:

ఛత్తీస్‌ఘడ్‌లోని బస్తర్‌కు చెందిన గోండ్ గిరిజనులు వీటిని తయారుచేశారు. సులర్ వెదురు పిల్లనగ్రోవులు అద్భుతమైన సంగీతాన్ని వీనుల విందుచేస్తాయి. సంప్రదాయవేణువుల లా కాకుండా ఇది ఒంటి చేతితో వాయించడం ద్వారా సులభంగా అద్భుతమైన స్వరాలను పలికించగలదు. ఇందుకు వారు ఒక ప్రత్యేకమైన వెదురును ఎంపిక చేసుకుంటారు. దానికి రంధ్రాలు చేసి, దానిపై చేప బొబ్మలతో అందంగా రూపొందిస్తారు. దీనిపై గీతలు, త్రిభుజాల గుర్తులు వేస్తారు. సంగీతమే కాకుండా ఈ సులర్‌కు పిల్లనగ్రోవి ఉపయోగాలు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఇవి గిరిజనులు అడవిలో వెళ్ళేటపుడు వీటిని ఊదుతూ శబ్దం చేయడం ద్వారా జంతువులు దూరంగా వెళతాయి. అలాగే పశువులకు అడవిలో మార్గనిర్దేశం చేస్తాయి. అద్భుతమైన కళాకృతితో పాటు దీని ఉపయోగం కూడా అద్భుతమైనదే. ఇది గోండుల దేశీయ కళాత్మక నైపుణ్యానికి నిలువుటద్దంగా నిలుస్తుంది.

–గోం డుల పెయింటింగ్ ఎంతో కళాత్మకమైనది. వారి సృజనాత్మక పెయింటింగ్స్ వారికి ప్రకృతి, సంప్రదాయాలతో గల అనుబంధాన్ని తెలియజేస్తుంది. ఈ పెయింటింగ్స్, ప్రపంచవ్యాప్తంగ గల కళాభిమానుల హృదయాలను హత్తుకునే విధంగా ఉంటాయి. గోండు కళాకారులు సమకాలీన మాధ్యమాల ద్వారా ,కొత్త ఒరవడితో తమ కళాత్మక పెయింటింగ్లను రూపొందిస్తారు. ఇందులో అద్భుతమైన రంగులు వాటి ప్రత్యేకత. ఇవి వారి సామాజిక అనుబంధాన్ని, రోజువారి జీవితంలోని అంశాలను పెనవేసుకునే విధంగా ఉంటాయి. గోండుల పెయింటింగ్స్ పరిసరాలతో అనుబంధం కలిగి ఉంటాయి.

గోడకు వేలాడదీసే గుజరాతి కళాత్మక తోరణాలు. గుజరాత్ లోని దహోద్ కు చెందిన భిల్ పటేలియా తెగ వారు వీటిని రూపొందిస్తారు. ఇది ప్రాచీన గుజరాతీ కళ. దీనిఇని వారు కాపాడుకుంటూ వస్తున్నారు. గోడలకు వేలాడదీసే ఈ అపురూప కళాకృతులు ప్రతిఒక్కరికీ నచ్చుతాయి. పశ్చిమ గుజరాత్లోని భిల్ తెగ వారు వీటిని అందంగా రూపొందిస్తారు. ఇందులో తొలుత బొమ్మలు, ఊయలకు అమర్చే పక్షుల బొమ్మలు వంటివి ఉండేవి. ఫీచర్ కాటన్ వస్త్రం, రీసైకిల్ చేసిన సామగ్రిని వాడి వీటిని రూపొందిస్తారు. ఇప్పుడు వీరు వీటికి మిర్రర్ వర్క్ , జరి, వివిధ రాళ్లు, బీడ్లు,చేర్చి సమకాలీన అభిరుచులకు అనుగుణంగా వీటిని రూపొందిస్తున్నారు.

హిమాచల్ ప్రదేశ్, జమ్ముకాశ్మీర్కు చెందిన గొర్రెల ఉన్నితో రూపొందించిన వస్త్రాలను అద్భుతమైన రీతిలో గిరిజనులు తయారు చేస్తున్నారు.

గతంలో తెలుపు ,నలుపు, బూడిద రంగులో వీటిని తయారు చేసేవారు. ఆ తర్వాత వీటిని రెండు మూడు రంగులమేళవింపుతో తయారు చేస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్, జమ్ముకాశ్మీర్ కుచెందిన బోధ్, భుటియా, గుజ్జర్ , బకర్వాల్ గిరిజన తెగలు వీటిని కళాత్మకంగా రూపొందిస్తున్నాయి. స్వచ్ఛమైన ఉన్నితో వీటిని తయారు చేస్తున్నారు. జాకెట్లు, షాల్స్, ఇతర రకాల దుస్తులను అందంగా వీటితో తయారు చేస్తున్నారు. ఎంతో శ్రమించి వాటిని తయారు చేస్తున్నారు.

అరకు లోయ కాఫీ: ఆంధ్రప్రదేశ్లోని ప్రకృతి అందాలకు నిలయమైన అరకు లోయ నుంచి ఘుమఘుమ లాడే సువాసనతో , సుస్థిర వ్యవసాయ పద్ధతుల ద్వారా

రాజస్థాన్ కు చెందిన కళాకారులు వీటిని రూపొందిస్తారు. వీరు గొప్ప గిరిజన వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని వీటిని రూపొందిస్తున్నారు.

మొజాయి కళాకృతి పద్ధతిలో దీపాల షేడ్లు, క్యాండిల్ హోల్డర్లు తయారు చేస్తారు. వీటిని వెలిగించినపుడు, ఇవి కలడోస్కోప్ రంగులను ప్రతిబింబిస్తాయి. దీనితో ఆ ప్రాంతం రంగురంగులతో వెలుగులు నిండుతాయి.

మీనాకారీ అనేది మరో రకమైన కళ. ఇది లోహపు వస్తువులపై మినరల్ తో కూడిన వాటిని అద్దుతారు. ఇది మొఘలుల కాలంలో ఉండేది. ఈ రాజస్థానీ సంప్రదాయం అనుసరించడానికి అద్భుతమైన నైపుణ్యం అవసరం. సున్నితమైన డిజైన్లు లోహాలపై చిత్రించి వాటిని రంగులతో నింపుతారు. ఎనామిల్ కోటింగ్ కూడా ఉంటుంది. మీనా గిరిజన తెగ లోహపు అంబారీలను అద్భుతంగా తయారు చేస్తుంది. ఇందులో అలంకరణ కూడా ఎంతో ప్రత్యేకం. వీటిని బంగారు, వెండి, రాగి వంటి వాటితో కూడా తయారు చేస్తున్నారు. ఇవి ఒక్కొక్కటి ఒక్కొక్క అద్భుత నైపుణ్యం కలిగినది. ఇది రాజస్థాన్ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది.

ఎంతో నైపుణ్యంతో వివిధ కళాకారులు రూపొందించిన ఈ ఉత్పత్తులు కేవలం అలంకరణకు మాత్రమే పరిమితమైనవి కావు. ఇవి భారతదేశపు గొప్ప సాంస్కృతిక వైవిధ్యాన్ని, వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి

ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం నయారా ఎనర్జీతో కలిసి పని చేస్తుంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఎన్జీఈఎల్), భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ పవర్ ప్రొడ్యూసర్ ఎన్టీపీసీ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ నయారా ఎనర్జీ, అంతర్జాతీయ స్థాయికి చెందిన కొత్త–యుగం అంతర్జాతీయ దిగువ ఇంధన సంస్థ, ఈ రోజు ఒక అవగాహనా ఒప్పందం (ఎంయూవీ) కుదుర్చుకున్నాయి. గ్రీన్ హైడ్రోజన్ గ్రీన్ ఎనర్జీ స్పేస్‌లో అవకాశాలను అన్వేషించడానికే ఈ ప్రయత్నమని తెలిపాయి. నయారా ఎనర్జీ క్యాప్టివ్ యూసేజ్ కోసం గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి, డీకార్బనైజేషన్‌ను వేగవంతం చేయడానికి కార్బన్ పాదముద్రలో ఉత్ప్రేరక తగ్గింపుకు సహకారాన్ని అందిస్తుంది. ఈ సహకారం భారతదేశంలో హైడ్రోజన్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి ఎన్టీపీసీ కార్యక్రమాలకు అనుగుణంగా ఉంది. ప్రధానమంత్రి నిర్దేశించిన స్వయం సమృద్ధి భారతదేశం (ఆత్మనిర్భర్ భారత్) దృష్టికి అనుగుణంగా ఉంది. ఎంజీఇఎల్ సిఇఒ మోహిత్ భార్గవ, నయారా ఎనర్జీ హెడ్–టెక్నికల్ అమర్ కుమార్‌తో పాటు ఎన్‌టిపిసి, ఎంజిఇఎల్, నయారా ఎనర్జీ ఇతర సీనియర్ అధికారులు ఎంఒయు సంతకం కార్యక్రమంలో పాల్గొన్నారు. బృందాన్ని అభినందిస్తూ ఎన్జీఈఎల్ సీఈఓ, మోహిత్ భార్గవ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి అత్యాధునిక సాంకేతికతలను అన్వేషిస్తుంది అమలు చేస్తుంది. "శుభ్రమైన స్థిరమైన ఇంధన వనరులకు భారతదేశం పరివర్తనను వేగవంతం చేయడానికి మా భాగస్వామ్య నిబద్ధతలో నయారా ఎనర్జీతో చేతులు కలపడం మాకు సంతోషంగా ఉంది. భారతదేశం స్వచ్ఛమైన ఇంధన భవిష్యత్తుకు గ్రీన్ హైడ్రోజన్ కీలకమైన అంశం, ఈ భాగస్వామ్యంతో, మేము గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి అత్యాధునిక సాంకేతికతలను అన్వేషిస్తాము అమలు చేస్తాము, ఇది స్వచ్ఛమైన మరింత స్థితిస్థాపక శక్తి ప్రకృతి దృశ్యానికి దోహదపడుతుంది. ఎన్జీఈఎల్ ద్వారా, మేము మా గ్రీన్ ఎనర్జీ పోర్ట్‌ఫోలియోను విస్తరించడానికి అంకితభావంతో ఉన్నాము ఈ సహకారం దేశం కోసం పచ్చదనం మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం మా కనికరంలేని అన్వేషణకు ఉదాహరణ.

గ్రీన్ హైడ్రోజన్, సీఈఓ, నయారా ఎనర్జీ కోసం ఎన్టీపీసీ చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తూ, డాక్టర్ అలోయిస్ విరాగ్, నయారా ఎనర్జీ ఇంధన పరిశ్రమలో ప్రముఖ సంస్థగా ఉందని, కంపెనీ అన్ని వ్యాపార కార్యకలాపాలలో పర్యావరణ సుస్థిరత లోతుగా పాతుకుపోయిందని తెలియజేశారు. "ఈ రోజు, గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని అన్వేషించడానికి గ్రీన్ ఎనర్జీ వ్యాపారంలో అగ్రగామి అయిన ఎన్టీపీసీతో భాగస్వామ్యం చేయడం ద్వారా మేము ఒక ముఖ్యమైన ముందడుగు వేస్తున్నాము. ఈ సహకారం దేశం శక్తి పరివర్తన లక్ష్యాలను సాధించడానికి దోహదపడుతుంది." అని ఆయన అన్నారు. ఎన్టీపీసీ భారతదేశపు అతిపెద్ద పవర్ యుటిలిటీ, ఇది మొత్తం 73 గిగావాట్ల కంటే ఎక్కువ స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉంది. దాని పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను పెంచడంలో భాగంగా, గ్రీన్ హైడ్రోజన్, ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీస్ రౌండ్–ది–క్లాక్ ఆర్ఈ పవర్‌లో వ్యాపారాలతో సహా పునరుత్పాదక ఇంధన ఉద్యానవనాలు ప్రాజెక్ట్‌లను చేపట్టేందుకు పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఎన్జీఈఎల్ ఏర్పడింది. ఎన్టీపీసీ గ్రూప్ 2032 నాటికి 60 గిగావాట్ల ఆర్ఈ సామర్థ్యాన్ని కలిగి ఉంది ప్రస్తుతం 20+ గిగావాట్ల పైప్‌లైన్‌పై పని చేస్తోంది, వీటిలో 3 గిగావాట్ల కంటే ఎక్కువ కార్యాచరణ సామర్థ్యం ఉంది. నయారా ఎనర్జీ అనేది రిఫైనింగ్ నుండి రిటైల్ వరకు హైడ్రోకార్బన్ వాల్యూ చైన్‌లో బలమైన ఉనికిని కలిగి ఉన్న అంతర్జాతీయ స్థాయి సమగ్ర దిగువ సం

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం- డీఎస్పీ నాగేంద్ర చారి

-అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

-సరైన పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు,02 ఆటో లు స్వాధీనం.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): నేరాల నియంత్రణ నే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుంది అని అందులో

భాగంగానే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల అనుసారం కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నామని వేములవాడ డిఎస్పి నాగేంద్రచరి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెట్టెకుంటా గ్రామంలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంనిర్వహించారు.ఈ సందర్భం గా డిఎస్పీ మట్లాడుతుప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి మరియు ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. పట్టణ,గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామలుగాచేయలనే జిల్లా ఎస్పీ ఉద్దేశ్యం తోనే ఈ యొక్క కార్యక్రమనీ నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి పేపర్లు లేని, సరైన నంబర్ ప్లేట్స్ లేని 34 ద్విచక్ర వాహనాలు ,02 ఆటోలు సీజ్ చేయడం జరిగిందని సబంధించిన వాహన దారులకు సరైన పాత్రలు చూపించి వాహనాలు తీసుకవేళ్ళవచ్చు అన్నారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, మరియు డైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు.గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ వుంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని లేదా డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు చేపడతాం అన్నారు.గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు .ప్రజలు సైబర్ నేరాల పట్లఅప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని అన్నారు. అదేవిధంగామొబైల్ ఫోన్ పోయిన చోరికి గురైనా www.ceir.gov.in పోర్టల్ నందు పిర్యాదు చేయండి. పోగొట్టుకున్న ఫోన్ ను త్వరితగతిన రికవరీ చేయడం జరుగుతుంది.ఈ యొక్క కార్యక్రమానీ తరుచుగా నిర్వహిస్తామని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన గాంజా, గుడుంబా రవాణా మరియు విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ లు కరుణాకర్, కృష్ణకుమార్, ఎస్.ఐ ఆర్.ఎస్.ఐ లు డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సభాపతి పోచారంకు ఇబ్రహీంపేట తాండవాసుల మద్దతు

కామారెడ్డి, సెప్టెంబర్ 12:నేటినిజం (ప్రతినిధి): బాన్సువాడ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డికి బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట తాండా వాసులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గత నలభై సంవత్సరాలుగా పోచారం శ్రీనివాస రెడ్డి తామంతా కుటుంబ సభ్యులుగా కలిసి, మెలిసి ఉన్నామని, కష్ట సుఖాల్లో నిత్యం తాండా వాసులకు తోడుగా ఉన్న నాయకుడు పోచారం అని గిరిజనులు తెలిపారు. తమ తాండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంతో పాటుగా తాండాలో పనుల కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా పోచారం శ్రీనివాసరెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్నామని తెలిపారు.

పోచారం శ్రీనివాసరెడ్డికి బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఓఓం గా అవకాశం కల్పించిన ఖీూ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కి తాండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు.గులాబీ జెండా తప్ప తమ తాండాలో వేరే జెండాలకు అనుమతి లేదని, ఎన్నికల ప్రచారం కోసం వేరే పార్టీల అభ్యర్థులు తమ గ్రామానికి రావద్దని తాండా వాసులు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపేట గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, ఇబ్రహీంపేట గ్రామ ఖీూ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమితి గ్రామ కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, గ్రామస్తులు. ఇబ్రహీంపేట్ తాండ సర్పంచ్ ప్రేమ్ సింగ్, ఉపసర్పంచ్ గణేష్, మోహన్ నాయక్, కిషన్ నాయక్ పలువురు వార్డు సభ్యులు తండావాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కాలేజ్ విశ్రాంతి ప్రిన్సిపాల్ -డాక్టర్ బి. మధుసూదన్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): విద్యార్థులంతా ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కరీంనగర్ విశ్రాంత ప్రిన్సిపాల్, ప్రముఖ కవి రచయిత, మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ బి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో మంగళవారం నాడు కళాశాల ఐక్యూఏసి ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిగ్రీ విద్య, ఉన్నత విద్యకి మొదటి మెట్టు అని అన్నారు. విద్యార్థులంతా ప్రథమ సంవత్సరం నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ దిశగా ప్రతిరోజు కృషి చేస్తూ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, కళాశాలలో అడ్మిషన్స్ పొందిన విద్యార్థులను అభినందించి, ప్రతిరోజు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై విజ్ఞానాన్ని సముపార్జించాలని సూచించారు.కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కళాశాల సకల సదుపాయాలు కలిగి ఉండి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపును పొందిందని తెలిపారు. కళాశాలలోని గ్రంథాలయం, ప్రయోగశాలలు, క్రీడా సదుపాయాలు తదితర వసతులు, సౌకర్యాలు, సేవలపై విద్యార్థులకి ఆయన విద్యార్థులకి కూలంకషంగా అవగాహన కల్పించారు.కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ మధురాజేష్ మాట్లాడుతూ కళాశాలలో అన్ని అర్హతలు కలిగి, నిష్ణాతులైన అధ్యాపకుల సేవలను, కళాశాల లోని మౌలిక సదుపాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ వి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ మధు రాజేష్, ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ రమాదేవి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ అప్సారీ ఉస్మాని, డాక్టర్ మల్లారెడ్డి, రాజేష్, డాక్టర్ శ్రీనివాసులు, నారాయణ, నరసయ్య, డాక్టర్ కరుణ, మధుబాబు, దీపిక, డాక్టర్ అర్జున్, ఫకీర్ బాబా తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు సుపరిపాలనకు పెద్దపీట

-ప్రజల వద్దకు పాలన అందించడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామి!

-ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేస్తేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.....

-జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయితి రాజ్ ఇంజనీర్ శాఖలో నూతన విజిలెన్స్ మరియు క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని నూతన కార్యాలయాన్ని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి ప్రారంభినీచారు.జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అగ్రగామిగా నిలపడం కోసం ఉన్నతమైన, స్వచ్ఛమైన మరియు పారదర్శకమైన సుపరిపాలన తెలంగాణ ప్రజలకు అందించే దిశగా కెసిఆర్ నాయకత్వంలోని మన ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పని చేస్తేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మన మంత్రికేటీఆర్ మార్గదర్శనంలో మన జిల్లా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిచిందన్నారు. భూమి చుట్టూ అల్లుకున్న సమస్యల కు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ధరణి నీ తెచ్చిందన్నారు. ధరణితో భూ లావాదేవీలు సులభంగా వేగంగా చేయడంతో పాటు పారదర్శక , ట్యాంపరింగ్ కు అవకాశం లేని రికార్డుల నిర్వహణ ఉంటుందన్నారు.

భూ సమస్యలు తగ్గాయని అన్నారు. 9 మండలాలను 13 మండలాలుగా పరిపాలనా వ్యవస్థీకరణ చేసుకోవడంతోపాటు కొత్తగా వేములవాడను కూడా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరిగిందన్నారు అలాగే వ్యవసాయ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖలు కూడా చేపట్టిన సంస్కరణలు మంచి స్పందన లభించింది అన్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం ద్వారా విధులు బాధ్యతలతో పాటు జవాబుతారు తను కూడా పెరిగింది అన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన 56 గ్రామపంచాయతీ ల వల్ల ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగడంతో పాటు ఆ మేరకు సేవలు పెరిగాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ ని కలిసే పరిస్థితి చాలా చాలా తక్కువ కలిగేది. 52 మండలాలు ఉన్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మండలాలకు, గ్రామాలకు కలెక్టర్ గారు రావాలంటే మూడు, నాలుగు నెలలు పట్టేది. అలాంటిది ఇప్పుడు చిన్న జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ ని కలిసి సమస్యను పరిష్కరించుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, ఎంపీపీ లు చంద్రయ్య గౌడ్, మానస రాజు, జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, జిల్లా పంచాయితి రాజ్ ఇంజనీర్ అధికారి సూర్య ప్రకాష్, డి వై . ఈ ఈ ముని రాజ్, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

170 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం అత్యవసరంగా పొలాల్లో లాండింగ్

మాస్కో సెప్టెంబర్ 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్): రష్యాలో 170 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ విమానం అత్యవసరంగా పొలాల్లో దిగింది ఉరల్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఆ విమానం ఇవాళ నోవోసిబిర్స్క్ ప్రాంతంలో ఉన్న కామెనేకి గ్రామం వద్ద ఉన్న పొలాల్లో ల్యాండింగ్ అయ్యింది. ఎయిర్‌పోర్టులో దించేందుకు ప్రయత్నం చేసినా.. ఆ విమానం రన్‌వే వరకు వెళ్లలేకపోయింది. దీంతో అత్యవసరంగా ఆ విమానాన్ని .. గోధుమ పొలంలోనే దించేశారు. ఎయిర్‌బస్ ఏ320 విమానం.. సోచి నుంచి ఓమ్స్కకు వెళ్తోంది. మార్గమధ్యలో ఎమర్జెన్సీ సందేశం రావడంతో.. ఆ విమానాన్ని నోవోసిబిర్స్కకు పంపే ప్రయత్నం చేశారు. కానీ ఆ విమానం మధ్యలోనే ల్యాండ్ అయ్యింది. నోవోసిబిర్స్కకు సుమారు 180 కిలోమీటర్ల దూరంలో దాన్ని దించారు. హైడ్రాలిక్స్ లోపం తలెత్తడంతో విమానాన్ని ల్యాండ్ చేశారు. 170 మందితో వెళ్తున్న ఆ విమానంలో 23 మంది చిన్నారులు కూడా ఉన్నారు.

చంద్రబాబు నాయుడుని బేషరతుగా విడుదల చేయాలి

-అవునూరి దయాకర్ రావు తెలుగుదేశం పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్, రిమాండ్ చేయడాన్ని నిరసిస్తూ 4 వ రోజులో భాగంగా అవునూరి దయాకర్ రావు,పార్లమెంట్ ఉపాధ్యక్షులు మచ్చ ఆంజనేయులు ఆధ్వర్యంలో తంగళ్లపెల్లి మండల కేంద్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా అవునూరి దయాకర్ రావు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు మీద తప్పుడు కేసులు పెట్టడాని తెలుగుదేశం పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం .బేషరతుగా బాబు గారిని తక్షణమే విడుదల చేయాలని లేని పక్షంలో ఈ నిరసనలు కొనసాగిస్తామని హెచ్చరిం చారు.ఇట్టి కార్యక్రమంలో తంగళ్లపెల్లి మండల అధ్యక్షులు కడారి రాంరెడ్డి ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య దర్శి వడ్లూరి రాజాం,ప్రధాన కార్యదర్శి పయ్యావుల లక్ష్మణ్,గ్రామ శాఖ అధ్యక్షులు గ్యాధ సత్తయ్య,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కోడం దత్తాద్రి, మండల కార్యదర్శి కందుకూరి మహేశ్,మండల ఉపాధ్యక్షులు పంజా బాలరాజు,మండల అధికార ప్రతినిధి మిద్దె ప్రకాశ్,సుదర్శన్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు...

వచ్చే ఏడాది సముద్రయాన్ - కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి రవిచంద్రన్

అమరావతి, సెప్టెంబర్ 12: అంతరిక్ష పరిశోధనలకు చంద్రయాన్ చేపట్టినట్టే సముద్ర వనరుల అధ్యయనం, పరిరక్షణ, ఉత్పత్తుల ఆదాయం పెంపు మౌలిక లక్ష్యాలుగా మన దేశం వచ్చే ఏడాది సముద్రయాన్ చేపట్టనున్నట్టు కేంద్ర భూవిజ్ఞాన శాస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.రవిచంద్రన్ వెల్లడించారు. ఇన్నోవేషన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ (ఐ ఎస్ టి ఎఫ్) తిరుపతి, ఐ ఐ టి తిరుపతి, విజ్ఞాన భారతి ల సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక ఐ ఐ టి క్యాంపస్ లో నేషనల్ ఎస్ అండ్ టి సిస్టమ్స్ అనే అంశం పై జరిగిన సదస్సు లో ఆయన పాల్గొన్నారు

తొమ్మిది రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలకు విస్తరించి ఉన్న 7,500 కిలో మీటర్లకు విస్తరించి ఉన్న సముద్ర తీరంలో 212 చిన్న పెద్ద పోర్టుల ద్వారా ఏటా 4.4 మిలియన్ల ఆహార సేకరణ జరుగుతోందన్నారు. సముద్రం ద్వారా 4 శాతం జాతీయ ఆదాయం మాత్రం వస్తోందన్నారు. ఆ ఆదాయాన్ని రాబోయే కాలంలో 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో పలురకాల కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా డీప్ ఓషన్ టెక్నాలజీ మిషన్లో భాగంగా సముద్ర వనరులు, సముద్ర గర్భంలోని జీవ వైవిధ్యంపై అధ్యయనం చేసేందుకు సముద్రయాన్ ప్రాజెక్టును చేపడుతున్నట్లు ఆయన వివరించారు.

ముగ్గురు అక్వానాట్స్ తో ప్రయాణం చేయడానికి అనువైన జలాంతర్గామిని ఈ పరిశోధనకు సిద్ధం చేస్తున్నట్లు డాక్టర్ రవిచంద్రన్ పేర్కొన్నారు. అంతేకాకుండా సముద్ర జల చరాలను గుర్తించడమే కాకుండా వాటి పరిరక్షణకు డీప్ సీ డ్రైవర్సిటీ పరిశోధన జరుగుతుందన్నారు. ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్ వంటి సముద్ర ఆర్థిక వనరులను సమగ్రంగా గుర్తించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు.

.విజ్ఞానభారతి డైరెక్టర్ జనరల్ త్రిస్టా రాకూర్ మాట్లాడుతూ ఐ ఎస్ ఎం ఆర్ ద్వారా నికోటిన్ లేని పోగాకు వంటి ప్రయోగాలను చేస్తున్నామని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన నీతి ఆయోగ్ మెంబర్, డాక్టర్ కే సారస్వత్ మాట్లాడుతూ, సమాజ స్థితి గతులను సైన్స్ మారుస్తుందన్నారు. స్థిరమైన సమాజం కోసం శాస్త్ర సాంకేతిక రంగాని సమగ్రంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. టెక్నాలజీ ద్వారా సంపదను సృష్టించుకోవాలని సూచించారు.

డీఆర్డీవో డైరెక్టర్ జనరల్ డాక్టర్ బికే దాస్ డీఆర్డీవో సాధించిన ప్రగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారత రాడార్లు, ఆయుధాల సామర్థ్యాన్ని వివరిస్తూ టెక్నాలజీ వృద్ధి కోసం డీఆర్డీవో చేస్తున్న కృషిని వివరించారు.

శాంతాబయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ, హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను తయారు చేసిన నేపథ్యాన్ని వివరిస్తూ, కష్టాన్ని నమ్ముకున్న ప్రతి ఒక్కరూ సత్ఫలితాలను సాధిస్తారన్నారు.

తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ. తిరుపతి ఐఎస్ టీ ఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ డి నారాయణరావు కార్యదర్శి టి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు భేష్...యూనిసెఫ్ డెలిగేట్స్

సంగారెడ్డి, సెప్టెంబర్ 12: (నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలు బాగున్నాయని, ఆస్పత్రుల నిర్వాహణ, రోగుల పట్ల తీసుకుంటున్న శ్రద్ధ, అందిస్తున్న వైద్య చికిత్సలను యూనిసెఫ్ డెలిగేట్స్ అభినందించారు.

మంగళవారం సుమారు 35 మంది యూనిసెఫ్ డెలిగేట్స్ బృందము సంగారెడ్డి జిల్లాలో పర్యటించి, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందుతున్న వైద్య సేవలు, గర్భిణీలు పిల్లల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. సంగారెడ్డి లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రిని సందర్శించి పరిశీలించారు. మాతా శిశు మరణాల రేటు తగ్గుదలకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు

. పిల్లలకు గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారం, నిర్ణీత సమయంలో ఇస్తున్న వ్యాక్సినేషన్లు, వైద్యులు వైద్య సిబ్బంది అందిస్తున్న సహకారాన్ని పరిశీలించారు. మాత శిశు ఆసుపత్రిని కలియతిరిగి చూసారు. ఆస్పత్రి నిర్వహణ అందిస్తున్న సేవలపై యూనిసఫ్ బృందం సంతృప్తిని వ్యక్తం చేశారు.

అంతకుముందు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యులు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గాయత్రి దేవి, జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ అని ల్, డాక్టర్ శశాంక్, పిల్లల విభాగపు హెచ్ ఓ డి, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుండి విచ్చేసిన డాక్టర్ సుమిత్ర, డాక్టర్ అప్పర్ణ, తదితరులు తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ బలోపేతం చేసి, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను, హెల్త్ ఇండికేటర్స్ మేరకు తీసుకుంటున్న చర్యలు, పేదలకు నాణ్యమైన వైద్య సదుపాయాలను అందించడమే లక్ష్యంగా చేస్తున్న కార్యక్రమాలను యూనిసెఫ్ బృందానికి పి పి టి ద్వారా వివరించారు. మాతా శిశు సంరక్షణకు తీసుకుంటున్న ఆయా చర్యలపై వివరించారు. గర్భిణులకు న్యూట్రిషన్ కిట్, ప్రసవానంతరం కెసిఆర్ కిట్ అందిస్తున్నామని, అదేవిధంగా సాధారణ ప్రసవాలు చేసేలా వైద్య సిబ్బందిని ప్రోత్సహిస్తున్నామని, దాంతో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది అన్నారు. జిల్లాలో 86 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్నాయని తెలిపారు . యూనిసెఫ్ సహకారంతో అందిస్తున్న సేవలను వివరించారు. 18 సంవత్సరాలు పైబడిన మహిళల కోసం ప్రత్యేక వ్యాధులను గుర్తించి చికిత్స అందించడానికి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో ఆసుపత్రుల వివరాలు అందిస్తున్న సేవలను డిఎం అండ్ హెచ్ఓ తెలియజేశారు.

ప్రజలకు మరింత చేరువగా వెళ్లడానికి "ఠాణా దివస్"- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

- ప్రజల వద్ద నుండి 50 ఫిర్యాదులు స్వీకరణ,

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 12:(నేటినిజం ప్రతినిధి): ప్రజలకు మరింత చేరువగా పోలిసింగ్ వెళ్ళడానికి,వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "ఠాణా దివస్" కార్యక్రమాన్ని ప్రతి నెల మొదటి వారంలో ఒక రోజున ఒక పోలీస్ స్టేషన్లో నిర్వహించి ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించి అట్టి సమస్యలు పరిష్కరిస్తు జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున "ఠాణా దివస్" కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి 50 అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వెనువెంటనే అధికారులకు ఆదేశాలు జరిచేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు పోలీస్ లపై నమ్మకం కలిగేలా,దివ్యాంగులు, వృద్ధులు,దూరప్రాంతల నుండి తన కార్యాలయనికి రాలేని వారి వద్దకే పోలీస్ సేవలు అందలనే ఉద్దేశ్యంతో "ఠాణా దివస్" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని,గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ పోగ్రామ్స్ నిర్వహిస్తు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకం అవుతూ గ్రామాలలో శాంతి భద్రతను పరిరక్షణకై కృషి చేస్తున్నామని అన్నారు..ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలని అడిగి తెలుసుకుని అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించడం జరిగిందని, తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని,సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నరు.భూ తగాధాలలో క్రిమినల్ సమస్య ఉన్న ఫిర్యాదులలో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించామని,సివిల్ సమస్యకు సంబంధించిన పిర్యాదులను కోర్టు లో పరిష్కరించుకోవాలని దానికోసం లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తాం అన్నారు. వేములవాడ రూరల్, టౌన్,ఎల్లారెడ్డిపేట్,ఇల్లంతకుంట,బోయినపల్లి పోలీస్ స్టేషన్లలో నిర్వహించిన "ఠాణా దివస్" కార్యక్రమంలో వచ్చిన 52 ఫిర్యాదులలో ఎఫ్ ఐ ఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని,40 ఫిర్యాదులలో ఇతర శాఖలకు రాయడం జరిగింది అని, మహిళ ,కుటుంబ సమస్యలను జిల్లా షీ టీమ్, సఖి సెంటర్ కి రాయడం జరిగింది అని,కొన్ని పిర్యాదులలో ఇరు వర్గాల వారిని పిలిపించి వారి సమస్యలను పరిష్కరించామని,సివిల్ సమస్య ఉన్న పిర్యాదులలో కోర్టు వెళ్లాలని సూచించమని,కోర్టు ని ఏ విధంగా సంప్రదించలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో మాట్లాడి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.జిల్లా ఎస్పీ గారు స్వయంగా తమ దగ్గరికి వచ్చి ఓపికతో తమ ఫిర్యాదులు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందన్న అర్జీదారులు×ఈ కార్యక్రమంలో సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు..

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.